18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం శ్రీ సత్యసాయి
ఆదివారం | 02 మార్చి 2025 | పేజీలు 16

# క్షేత్రస్థాయిలో సర్వే నాణ్యతగా చేయాలి

పక్కా ప్రణాళికతో, సమయం వృధా చేయకుండా సర్వే చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,**

**క్షేత్రస్థాయిలో పీ - 4 సర్వేను పరిశీలించిన జిల్లా కలెక్టర్..**

**తాడిపత్రి మున్సిపాలిటీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



తాడిపత్రి మేజర్ న్యూస్: క్షేత్రస్థాయిలో పీ - 4 సర్వే, మిస్సింగ్ సిటిజన్, చైల్డ్ విత్అవుట్ ఆధార్, తదితర అంశాలపై సర్వే నాణ్యతగా చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. తాడిపత్రి పట్టణంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ శనివారం మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి, కమిషనర్ సబ్బి శివరామకృష్ణ తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. పర్యటనలో భాగంగా పట్టణంలోని 20వ వార్డులో ఉన్న క్రిష్ణాపురం-2 సచివాలయాన్ని తనిఖీ చేశారు. తదనంతరం 20వ వార్డు పరిధిలో క్షేత్రస్థాయిలో

మిగతా 3లో

## మాయ మాటలే పెట్టుబడి నిరుద్యోగులే టార్గెట్

# హే నామ్.. శ్యామ్ శ్యామ్ శ్యామ్






- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్ల నిర్వహణ
- ఆఫ్లైన్, ఆన్లైన్ పేరుతో ఫీజులా దోపిడీ
- చాప కింద నీరులా చేతులు కలిపిన పలువురు ప్రభుత్వ ఉద్యోగులు
- ప్రభుత్వ పుస్తకాలు కాఫీ కొట్టి కొత్తగా కలరింగ్ తో మరో వ్యాపారం
- చెడుపరుల చేతుల్లోకి నిరుద్యోగుల జీవితాలు ?
- ఇది శ్యామ్ అదెలాలో కొత్తకోణం

అనంతపురం, మేజర్ న్యూస్ నెట్‌వర్క్

వస పరుచుకునే మాయమాటలే వారి పెట్టుబడి. అప్పట్లోను ఇప్పట్లోను ఉత్తర భారత దేశంలోని హర్యానా, పంజాబ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ ఇలా ఒక్కచోటెంటే అంతటా డేరా బాబాలు అదే దొంగ బాబాలు లాంటివారు విస్తరించి వేలకోట్ల ఆస్తులు సంపాదించినట్టు వెలుగులోకి వచ్చిన ఎన్నో సంఘటనలు చూశాము. అయితే వీరందరిని తలదన్నేలా అవే మాయ మాటలే పెట్టుబడిగా నిరుద్యోగులను వశపరచుకుంటూ సంపాదనే లక్ష్యంగా వారి మానప్రాణాలతో చెలగాట మాడుతున్నా రట పలు కోచింగ్ సెంటర్ నిర్వాహకులు. అత్యంత విశ్వసనీయ వర్గాల ద్వారా మేజర్ న్యూస్ నెట్వర్క్ బృందంకు అందిన సమాచారం మేరకు "శ్యామ్ అదెలా సాధ్యం" అంటూ ఓ కథనా న్ని ప్రచురించాము. ఈ కథనం ప్రచురించి చిన రోజు కాస్త సంచలమైనప్పటికీ ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్ అన్నట్లుగా ఆ కోచింగ్ సెంటర్ నిర్వాహకులు వారి వెనకున్న ఆ ప్రభుత్వ దొంగలు వ్యవహారం నడిపారు.

03

### నిబంధనలకు విరుద్ధంగా నిర్వహణ..

ఏదైనా ఒక కోచింగ్ సెంటర్‌ను భారీ స్థాయిలో నిర్వహించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విధించిన అన్ని నిబంధనలు తూచా తప్పకుండా పాటించాల్సిందే. కోచింగ్ తీసుకునే నిరుద్యోగులకు అన్ని వసతులు కల్పించడమే కాకుండా వసూలు చేసే ఫీజులను డిస్ ప్లే చేయాలి, కోచింగ్ నిర్వాహకుడి పేరును డిస్ ప్లే చేయాలి,

## ఘనంగా ఎస్‌సీటీ ఎస్సైల

# పాసింగ్ అవుట్ పరేడ్



ముఖ్య అతిథులుగా రాష్ట్ర హోంశాఖ మంత్రి, రాష్ట్ర డిజిపి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్, అనంతపురంలోని పోలీసు శిక్షణ కళాశాలలో శిక్షణ పూర్తి చేసుకున్న 394 ఎస్ సీ టీ ఎస్సైల పాసింగ్ అవుట్ పరేడ్ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోంశాఖామాత్యులు వంగలపూడి అనిత, రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ముఖ్య అతిథులుగా పాల్గొని ఎస్ సీ టీ ఎస్సైలకు దిశానిర్దేశం చేశారు.

**రాష్ట్ర హోంశాఖామాత్యుల ప్రసంగం :** నిరంతరం శాంతి భద్రతల పరిరక్షణ మొదలుకొని అనేక కఠిన సవాళ్లను ఎదుర్కొని ప్రజలకు మెరుగైన సేవలను అందించడంలో పోలీస్ శాఖ కృషి ఎనలేనిది. అందుకు ముందుగా

మిగతా 2లో



## ధర్మవరంలో రూ.35 కోట్లతో

# మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు

మంత్రి సత్య కుమార్ యాదవ్

**క్లస్టర్ ఏర్పాటు కోసం స్థలాన్ని పరిశీలించిన అధికారులు**

**- ఎన్నికల హామీని నిలబెట్టుకుంటోన్న మంత్రి సత్యకుమార్**

ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరంలో 35 కోట్ల రూపాయల తో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందించనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు తెలిపారు. ధర్మవరంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో హ్యాండ్లూమ్ జెడి రాజారావు, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు, ఆర్డిఓ మహేష్, ఎమ్మార్వో నటరాజ్, మరియు ఇతర అధికారులు కలిసి శనివారం స్థల పరిశీలన చేసి ప్రాజెక్ట్ కు సంబంధించిన

మిగతా 2లో

## క్లబ్బును గబ్బు చేస్తున్న ఓ వైసీపీ నాయకుడు

చూస్తూ మౌనంగా ముఖ్య ప్రజా ప్రతినిధి, జిల్లా కలెక్టర్




# అడిగేవారే లేరని బరితెగింపు!!

- కమిటీనే లేదు అనామత్తు వైన్ షాప్‌కు అనుమతించిందెవ్వరూ..
- వైన్‌షాప్‌కి అటాచ్ చేసీ అను"మతుల్లేని మరో భవన నిర్మాణం
- మాదకద్రవ్యాలు, పేకాటకు అడ్డాగా మారుతోందంటూ పలువురు ప్రముఖుల ఆందోళన

మిగతా 4లో

కళ్ల ముందు అవినీతి, అక్రమాలు, వక్ర పనులు అడిగే వారే లేకపోతే హద్దు కు పొద్దే లేదు అన్నట్లుగా బరితెగి స్తున్నారు. ఎవరైనా నిజాయితీ అమాయకపు అధికారులు నిజాయి తీగానే చర్యలు తీసుకుందామని అటువైపు అడుగులు వేస్తే మేము ఫలానా మాజీ, తాజా ప్రజా ప్రతి నిధులకు టచ్ లో ఉన్నాం వాళ్లంతా మా వల్లే. మీరు మమ్మల్ని ఏమి చేయలేరు. చేతనైతే టచ్ చేసి చూడండి అనేలా సవాల్ విసురు తున్నారు అనంత నగర నడిబొడ్డున అనంతపురం క్లబ్ అది కూడా ప్రభుత్వ స్థలంలో వైన్ షాపు లాంటివి ఏర్పాటు చేయకూడనివి ఏర్పాటు చేస్తూ క్లబ్ ను గబ్బు చేస్తున్నారు.

అనంతపురం, మేజర్ న్యూస్

## మద్దతు ధర కల్పించి కందుల కొనుగోలు

### వ్యవసాయ అధికారి విజయకుమార్



కూడేరు మేజర్ న్యూస్ : కుడేరు మండలంలో రైతులు ఖరీఫ్ 2024 సీజన్‌లో 3724 హెక్టార్లలో అనగా 9128 ఎకరాల్లో కంది పం టను వర్షాధా రంగా సాగు చేసారు. ఆగష్టు సెప్టెంబర్ నెలలో ఒక మోస్తరుగా కురిసిన వర్షాలవల్ల కంది ఎకరానికి 3 నుండి 5 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ శాఖ మరియు ఏపీ మార్కుఫెడ్ ద్వారా కంది విత్తన సేకరణ క్వింటాలుకు 7550/- మద్దతు ధర ప్రకటించి గత నెలలో సేకరణకు పచ్చజెండా వూపడంతో మండలం లో ఇంతవరకూ 420 మంది రైతు సోదరుల నుండీ 4200 క్వింటాళ్ల కందులను సేకరించడం జరిగింది. సుమారుగా 70% రైతుల అకౌంట్లకు సొమ్ము జమచేయడం జరిగింది. ప్రస్తుతం కంది సేకరణలో కూడేరు మండలం జిల్లాలో 6 స్థానం లో వున్నది. ఇంకా కంది రైతులు ఎవరైనా వున్నట్లయితే ఈ అవకాశాన్నిసద్వినియోగం చేసుకోవాల్సిందిగా కూడేరు మండల వ్యవసాయ అధికారి విజయకుమార్, ఏఇవో శైలజ తెలియజేశారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



అనంతపురం మేజర్ న్యూస్ : మహిళలు అన్ని రంగాలలో రాణించాలి. శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని సికేపల్లి ప్రాజెక్టు పరిధిలో రామగిరి మండలం మాదాపురం అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ గౌరవ కవితా దేవి ఆదేశాల మేరకు మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బేటి బచావో బేటి పడావో కార్యక్రమాన్ని పిల్లలతో కలిసి ఫ్లిప్కార్డులు ప్రదర్శిస్తూ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల ప్రాధాన్యత గురించి వివరించారు. మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు చేపట్టాల్సిన అన్ని చర్యల గురించి వివరించారు. మహిళా దినోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ అరుణ మాదాపురం గ్రామ సర్పంచ్ బి గంగమ్మ పంచాయతీ సెక్రెటరీ భానుచందర్ వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్ ఇన్చార్జి హెచ్ఎం విజయ అంగన్వాడీ టీచర్ చంద్రకళ ఏఎన్ఎం ప్రీతి ఆశ వర్కర్ సుశీలమ్మ ఆయా మంజుల పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది

## విద్యతో పాటు విలువలు పెంపొందించుకోవాలి - జయన్న

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : విద్యార్థులు విద్యతో పాటు విలువలు పెంపొందించుకోవాలని



యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి జయన్న తెలిపారు. ఉరవకొండలో శ్రీ సాయి ట్యుటోరియల్స్ లో విద్యార్థులకు సరస్వతి పూజ డైరెక్టర్ రాము అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా సీఐ చిన్న గౌస్, ఎస్సై జనార్ధన్ నాయుడు, ఏ ఎస్ డబ్ల్యూ రామ్మోహన్, ఫిషరీస్ ఆఫీసర్ పెద్దబాబు నాయక్ హాజరయ్యారు. అతిథులు మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా అమూల్యమైనది. ప్రతీ ఒక్కరూ ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకుని ఆ లక్ష్యం వైపు అడుగులు వేయాలని సూచించారు. జయన్న మాట్లాడుతూ ఎవరైతే విద్యార్థి దశ నుంచే కష్టపడి ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకుటారో వారు విజేతగా నిలుస్తారన్నారుఈ కార్యక్రమంలో అతిథులను ఘనంగా సన్మానించి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలిపారు. యస్సీ యస్టీ ఐక్యవేదిక నాయకులు మదు ప్రసాద్, రాజశేఖర్, రామాంజనేయులు, సంస్థ సిబ్బంది, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాదిగ అమరవీరులకు ఘన నివాళులు

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మార్చి 1న ఎమ్మార్పీఎస్,



ఎంఎస్పి నియోజకవర్గం ఇంచార్జ నరసింహులు మాదిగ అధ్యక్షతన మాదిగ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ మండల అధ్యక్షులు మని భూషణం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాసులు మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిప్పగిరి లక్ష్మీనారాయణ, దోసిలోడికి ఇషాక్, కసాపురం బాలంజి నియులు, మోహన్, సురేష్, మంజునాథ, చికెన్ జగన్, వినోద్, వీరేష్, అంబేద్కర్ నగర్ రవి, నల్గొండ వన్నూరు, లాలప్ప మల్లేనిపల్లి, దోసలోడికి వెంకటేష్, నాగేంద్ర, నాగరాజు, జయ రాములు, వీరేష్, పురుషోత్తం తదితరులు పాల్గొనడం జరిగినది.

### ఘనంగా ఎస్‌సీటీ ఎస్సైల

# పాసింగ్ అవుట్ పరేడ్

▸▸ మొదటి పేజీ తరువాయి

డిజిపిని పోలీస్ శాఖను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఈరోజు 394 మంది సబ్-ఇన్ స్పెక్టర్ల పాసింగ్ అవుట్ పెరేడ్ కు ముఖ్య అతిథిగా హాజరైనందుకు చాలా సంతోషంగా ఉంది. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుని విధుల్లో చేరబోతున్న నూతన సబ్-ఇన్ స్పెక్టర్లందరికి నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నాను.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తూ, బాధితులకు న్యాయం చేయడం ద్వారానే వారికి భరోసా కలుగుతుంది. అప్పుడే మీరు మీ వృత్తికి న్యాయం చేసినవారవుతారనే విషయం గుర్తు పెట్టుకోవాలి. నూతనంగా సబ్- ఇన్ స్పెక్టర్లుగా శిక్షణ పూర్తిచేసుకున్న మీలో 97 మహిళా సబ్- ఇన్ స్పెక్టర్లు ఉండటం సంతోషంగా వుంది. మరి ఈ క్రమంలో రాష్ట్రంలో ఈ మధ్య కాలంలో మహిళలపై దాడులకు తెగపడుతున్న సంఘటనలు చూస్తున్నాం. మహిళలు, చిన్నారులపై ఏ చిన్న నేరం జరగకుండా వారిని కాపాడే బాధ్యత మనందరిపైనా ఉంది.. ప్రస్తుతం రాష్ట్రంలో శాంతిభద్రతలను పరిరక్షించడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించాల్సిన గురుతర భాద్యత ప్రధానంగా పోలీసు శాఖ పై వుంది.

**రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా ప్రసంగం :**

ఈరోజు ప్రతిజ్ఞ చేసిన విషయాలలో నిష్పక్షపాతంగా, నిర్భయంగా రాగద్వేషాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తామని ప్రమాణం చేశారు. ఈరోజు నుండీ పదవీ విరమణ పొందే వరకు ఈ ప్రతిజ్ఞలోని అంశాలను మరువకూడదు. మానవ హక్కులను కాపాడుతూ రాజ్యాంగంలో పొందుపరిచిన



చట్టాలకు అనుగుణంగా పని చేయడాన్ని ఎప్పుడు మరువకూడదు. మహిళలు, చిన్నారులు, అణగారిన వర్గాలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి గట్టి చర్యలు తీసుకుంటున్నాము. శాంతిభద్రతలను కాపాడుకోవడం ద్వారా మన రాష్ట్ర అభివృద్ధికి మనం తోడ్పడతామని విశ్వసిస్తున్నాను. ఈనేపథ్యంలో ప్రజలు, పోలీసు శాఖ, ప్రభుత్వం మీపై చాలా నమ్మకం ఉంచారు. అందరూ వారి అంచనాలకు అనుగుణంగా పనిచేయడానికి కృషి చేయాలి, అంకితభావం మరియు జవాబుదారీతనంతో పనిచేయాలి.

అనంతరం ...శిక్షణ సమయంలో ఫైరింగ్, ఇండోర్, అవుట్ డోర్ విభాగాలలో రాణించిన, ప్రతిభ కనపరిచిన శిక్షణార్థులకు రాష్ట్ర హోంశాఖామాత్యుల చేతుల మీదుగా పతకాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైనింగ్స్ విభాగం ఐజిపి కె.వి మోహన్ రావు ఐపీఎస్, ఏపీఎస్పీ బెటాలియన్స్ విభాగం ఐజిపి రాజకుమారి, కర్నూలు డిఐజి కోయ ప్రవీణ్, అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్, ఎస్పీలు వి.రత్న, రాధిక, మీనా, తాడిపత్రి ఏఎస్పి రోహిత్ కుమార్ చౌదరి, ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్యేలు పరిటాల సునీత, దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, ఎమ్మెస్ రాజు, పల్లె సింధూర రెడ్డి, పిటిసి కోర్స్ డైరెక్టర్ మల్లికార్జున వర్మ, పలువురు అదనపు ఎస్పీలు, డిఎస్పీలు సిఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో 35 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు

▸▸ మొదటి పేజీ తరువాయి

అన్ని ప్రణాళికలను సమీక్షించారు. ఎన్నికల సమయంలో ధర్మవరానికి మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తానని హామీఇచ్చిన మంత్రివర్యులు ప్రస్తుతం ఆ హామీ నెరవేర్చే విధంగా అడుగులు వేస్తున్నారు. గత జులై నెలలో క్లస్టర్ ఏర్పాటుకు కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ ని కలసి ధర్మవరంలో చేనేత రంగం అభివృద్ధి కోసం మెగా క్లస్టర్ ఏర్పాటుకు సహకారం అందించాలని కూడా కోరారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు హ్యాండ్లూమ్ జేడీ స్థల పరిశీలనకు ధర్మవరంకు రావడంతో నేతన్నల కలలు త్వరలోనే సాకారమవ నున్నాయి. ఈ సందర్భంగా ఇన్చార్జి హరీష్ బాబు మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ ద్వారా హ్యాండ్లూమ్ పరిశ్రమకు పునరుద్ధరణ, మరింత అభివృద్ధి సాధన లక్ష్యంగా పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని, ఈ మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ప్రాజెక్ట్ ద్వారా, స్థానిక కూలీలకు శ్రమావకాశాలు పెరిగే అవకాశం ఉన్నదని, అలాగే దేశ వ్యాప్తంగా మరియు అంతర్జాతీయంగా హ్యాండ్లూమ్ ఉత్పత్తుల మార్కెట్‌ను పెంపొందించడమే లక్ష్యం అని తెలిపారు. ప్రాజెక్ట్ ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు మంచి ప్రోత్సాహం లభించనుందని ఆయన అన్నారు. ఈ క్లస్టర్ నిర్మాణం పూర్తి అయిన తరువాత, ధర్మవరం ప్రాంతం హ్యాండ్లూమ్ పరిశ్రమలో దేశంలోనే ఒక ప్రముఖ కేంద్రంగా మారనుందని చెప్పారు. మంత్రివర్యులు సత్య కుమార్ గారు వైద్య ఆరోగ్యశాఖ మంత్రిగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ కార్యక్రమాల్లో తీరికలేకుండా ఉన్నప్పటికీ ధర్మవరం అభివృద్ధి కోసం నిరంతరం ఆలోచిస్తూ ఉన్నారని, ముఖ్యంగా ఎన్నికల హామీలను నిలబెట్టుకొనే విధంగా అడుగులు వేస్తున్నారని ఆయన వివరించారు.

## ఎమ్మెల్యే దగ్గుపాటి సొంత నిధులతో వాటర్ ప్లాంట్

### చంద్రబాబు నగర్ కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు

### జిల్లా అధ్యక్షుడుతో కలిసి వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే దగ్గుపాటి



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : అనంతపురం అర్బన్ నియోజకవర్గ పరిధిలోని చంద్రబాబు నగర్ కాలనీలో ఎన్టీఆర్ సుజల స్రవంతి వాటర్ ప్లాంట్ ను అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు. గతంలో చంద్రబాబు నగర్ వాసులు తమకు వాటర్ ప్లాంట్ కావాలని విజ్ఞప్తి చేయగా దీనిపై ఎమ్మెల్యే స్పందించారు. ఆయన సొంత నిధులతో కాలనీలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. శనివారం జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ తో కలిసి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు. ఈ వాటర్ ప్లాంట్ నిర్వహణ బాధ్యతను రుద్రంపేట పంచాయతీ టిడిపి అధ్యక్షుడు ఎస్ఎం భాషా కు అప్పచెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. వాటర్ ప్లాంట్ ను సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటికి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలో తాగునీటికి ఎలాంటి సమస్య రానివ్వమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వేసిన దృష్టిలో ఉంచుకొని ముందస్తుగానే చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రజలు ఎక్కడ నీటిని వృథా చేయకూడదని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ పరిశీలించిన ఆర్డీఓ కేశవ నాయుడు



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండల పరిధిలోని నాగులగుడ్డం తాండా గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంను అనంతపురం ఆర్డీఓ కేశవ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ పింఛన్ల పంపిణీలో ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకరావాలని సూచించారు. సకాలంలో అందరికీ పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్లమంలో తహశీల్దార్ సాకే బ్రహ్మయ్య,ఎంపీడీఓ భాస్కర్ రాయల్ ,సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### ఆడబిడ్డను పుట్టనిద్దాం...

# చదవనిద్దాం.. ఎదగనిద్దాం...

### 2025 మార్చి 1 నుంచి మార్చి 8వ తేదీ వరకు అంతర్జాతీయ మహిళా వారోత్సవాలు



ఉరవకొండ, మేజర్ న్యూస్ : బ్రుణ హత్యలు చట్టరీత్యా నేరమని, అలాంటి హత్యలు చేసుకుంటూ పోతే చివరకు సమాజం అమ్మలేని అనాథ అవుతుందని, ఆడబిడ్డ అయినా, మగ బిడ్డ అయినా సమానమైన భావన ప్రతి తల్లిదండ్రి కలిగి ఉండాలని ఉరవకొండ మండల ప్రత్యేక అధికారి కుష్బూ కొఠారి, సిడిపిఓ డాక్టర్ బి.ఎన్ శ్రీదేవి, సహాయ సిడిపిఓ ఎల్లమ్మ తెలిపారు. తొలి రోజు అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక జిల్లా పరిషత్ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో బేటి బచావో, బేటి పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఉన్నత పాఠశాల బాలికలతో కలిసి ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి కార్యకర్తలతో కలిసి సైకిల్ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ప్రత్యేక అధికారి కుష్బూ కొఠారి మాట్లాడుతూ ఆడబిడ్డ పుట్టిందని చాలామంది నిరుత్సాహం, బాధ్యత రాహిత్యం ప్రదర్శిస్తున్నారని అలాంటిది సరైన పద్ధతి కాదన్నారు. ఆడబిడ్డను పుట్టనిద్దాం, బతకనిద్దాం, చదవనిద్దాం, ఎదగనిద్దాం సృష్టిని ముందుకు సాగనిద్దామని పిలుపునిచ్చారు. చదువు ఉద్యోగం కోసమే కాదని, తన కుటుంబాన్ని తీర్చిదిద్దుకునేందుకు ఉపయోగపడుతుందన్న విషయాన్ని విద్యార్థినీలు గుర్తించుకోవాలని అవగాహన కల్పించారు. సిడిపిఓ బిఎన్ శ్రీదేవి మాట్లాడుతూ ఆడపిల్లను కన్న తల్లిదండ్రులకు మొక్కలను పంచి, మొక్క ఎలా పెరుగుతుందో మీ పాప అలాగే పెరగాలని ఆకాంక్షించారు. బాలికలు పుస్తకాలు మోసే వయసులో వారిపై పుస్తెల భారాన్ని మోపడం భావ్యం కాదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు రాజమ్మ, తిరుపాల్ బాయ్, రబియా, అంగన్వాడి కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులలో పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయిలో సర్వే నాణ్యతగా చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

పీ – 4 సర్వేని పరిశీలించారు. అలాగే చాకలి నాగలత అనే మహిళ ఇంటి వద్దకు వెళ్లి పీ – 4 సర్వేలో భాగంగా ఏం చదువుకున్నారు, ఏం పని చేస్తున్నారు, తదితర వివరా లను నమోదు చేశారు. తదనంతరం మిస్సింగ్ సిటిజ న్, చైల్డ్ విత్ అవుట్ ఆధార్, తదితర సర్వేకు సంబంధించి ప్రజలు అందుబాటులో లేకపోవడంపై సచివాలయ సిబ్బందిపై జిల్లా కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ఈ సర్వేని పరిశీలించాలని మున్సిపల్ కమిషనర్ ని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో పీ – 4 సర్వే, జి.ఎస్.డబ్ల్యు.ఎస్ లో భాగంగా మిస్సింగ్ సిటిజన్, చైల్డ్ విత్ అవుట్ ఆధార్, తదితర అంశాలపై సర్వే తూతూమంత్రంగా చేయరాదని, నాణ్యతగా ఉండాలన్నారు. సర్వే కోసం పక్కాగా ప్రణాళిక తయారు చేసుకోవాలని, సమయం వృధా చేయరాదని, ప్రతి ప్రశ్నను స్పష్టంగా అడగాలన్నారు. తాడిపత్రి మున్సిపాలిటీలో ఉన్న సచివాలయ ఉద్యోగులు రోజుకు నాలుగు ఇళ్లు సర్వే చేసినా రోజుకు వేయి ఇళ్లు పూర్తి అవుతాయన్నారు. ఈ దిశగా ప్రణాళికతో లక్ష్యం మేరకు ఉద్యోగులు పనిచేయాలన్నారు. సర్వే చేపట్టడంపై సచివాలయాల్లో సమావేశం జరగాలని, ఏరోజుకారోజు ప్రణాళిక ఉంటే త్వరితగతిన సర్వే పూర్తి చేయడం జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో సర్వేని సీరియస్ గా చేపట్టాలని, ఇందులో నిర్లక్ష్యం ఉండరాదన్నారు.

**మున్సిపల్ కార్యాలయం తనిఖీ :** అంతకుముందు పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



మున్సిపల్ కార్యాలయానికి రావడంతో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో తాగునీరు ఎలా వస్తోందని కౌన్సిలర్లతో జిల్లా కలెక్టర్ ఆరా తీయగా, వేసవి సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారని, రోజు విడిచి రోజు నీరు సరఫరా చేయడం జరుగుతోందని, ఎలాంటి సమస్య లేదని వారు తెలిపారు. తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ తరఫున అందించే సేవలలో, అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్ శివరామకృష్ణ, తహసీల్దార్ రజాక్ వలి, ఎంపిడిఓ ఫజిల్ భాష, ఈవోఆర్డీ వెంకటేష్, ఎపిఓ ఆదినారాయణమ్మ, ఆయా శాఖల అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# హే నామ్... శ్యామ్ శ్యామ్ శ్యామ్!!

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ విధుల్లో ఉన్న( ఉపాధ్యాయులు కానీ ఉద్యోగులు గాని ) వ్యక్తిగత ఆదాయం కోసం కోచింగ్ సెంటర్లో పనిచేయకూడదు. ఇలాంటివి ఎన్నో కోచింగ్ సెంటర్ నిర్వహణ ప్రదేశం నుండి నిరుద్యోగులకు ఆ కోచింగ్ సెంటర్ అందించే కనీస వసతుల పైన కూడా ప్రతిదీ పరిగణలోకి తీసుకోవాలి. అయితే "మేజర్ న్యూస్" దృష్టికి వచ్చిన హే నామ్ శ్యామ్ శ్యామ్ శ్యామ్ ఆఫ్లైన్ ఆన్లైన్ కోచింగ్ సెంటర్ పేరుతో ఉద్యోగం గ్యారెంటీ అంటూ చెప్పే మాయమాటలతో నిరుద్యోగులపై మెంటల్గా ఒత్తిడి తెస్తూ బాగా వెనకేసు కుంటున్నాడని తెలిసింది. కాకినాడలో ఏర్పాటైన ఈ కోచింగ్ సెంటర్ పలుచోట్లకు విస్తరించి కనీసం మౌలిక వసతులు కూడా లేని ప్రదేశాల్లో చెట్ల కింద బోధ కొట్టాల్లో నిర్వహిస్తూ ఫీజులు మాత్రం నిరుద్యోగులతో నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేస్తున్నారని తెలిసింది. ఇదే కాకుండా ఆన్లైన్ కోచింగ్, షార్ట్ టర్మ్ కోచింగ్, బుక్ పరీక్షలు, ప్రిపేర్ అభ్యర్థులకు మేమే మాయ దీపాలు, అల్లావుద్దీన్ అద్భుత దీపాలు అంటూ నోటికి వచ్చిన మాటలు వల్లె వేస్తూ కొందరు కోచింగ్ మాఫియా ఎందరో నిరుద్యోగ అభ్యర్థులను నట్టేట ముంచుతున్నారని తెలిసింది. పలు రకాల పేర్లతో ఉద్యోగులను భాగస్వాములుగా ఒకరు శ్యామ్, ఇంకోరు ఎస్ అండ్ ఎస్, మరొకరు అవనిగడ్డ, వేరొకరు కర్నూలు అశోక్, విజయనగరం శ్రీ శ్రీ ఇలా పలు రకాల పేర్లతో పలు కోచింగ్ సెంటర్లు యదేచ్ఛగా ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి విద్యను వ్యాపారంగా మార్చేస్తున్నారు.

**తాటాకు గుడిసెల్లో కోచింగ్ సెంటర్!!**

వీరందరిలో శ్యామ్ రూటే సపరేటు అని తెలిసింది. తాటాకు గుడిసెల్లో కోచింగ్ సెంటర్ నిర్వహించడం, గోరంత పాఠాలు చెప్పి కొండంత పబ్లిసిటీ తీసుకోవడం, పలు ప్రభుత్వ శాఖలకు చెందిన ఉన్నత ఉద్యోగులతో బుక్స్, వాల్ పోస్టర్స్ రిలీజ్ చేయిస్తూ బడులు ఎగ్గొట్టే దొంగ టీచర్లతో పాటలు వారి వారి కోచింగ్ సెంటర్ లో పాటలు చెప్పిస్తూ బరితెగించారని తెలిసింది. ఇదంతా ఒక ఎత్తైతే ప్రభుత్వ పుస్తకాలను కాపీ కొడుతూ కాపీరైట్ చట్టానికి విరుద్ధంగా తమవి కొత్త పుస్తకాలని నిరుద్యోగులను నమ్మిస్తూ ఆ పుస్తకాల్లో తప్పులు తప్పులుగా టైప్ చేసి సొమ్ము చేసుకోవడం విశేషం. ఇప్పటికైనా ప్రభుత్వ ఉన్నత అధికారులు ఇలాంటి వారిపై నిఘా పెట్టి కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు నిరుద్యోగులు, మేధావులు విద్యావంతులు కోరుతున్నారు.

# అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత ఇస్తూ బడ్జెట్ ఉంది

**పింఛన్ల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్**

**ఎన్డీఏ ప్రభుత్వం రాగానే మొదటి సంతకం పింఛన్ల పెంపు పైనే చేశారు..ఎమ్మెల్యే దగ్గుపాటి**

**ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోంది**



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తూ 3 లక్షల 22వేల కోట్ల రూపాయల తో బడ్జెట్ ప్రవేశపెట్టారని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. అనంతపురం నియోజకవర్గంలోని రుద్రంపేట పంచాయతీ తో పాటు పలు కాలనీల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయం నుంచి ఆయన స్థానిక టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. పింఛన్ దారులనడిగి వారి స్పందనను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం పింఛన్ల పెంపు పైన చేశారన్నారు. పింఛన్లు అందుకుంటున్న వారిలో సంతోషం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నగర ప్రధాన కార్యదర్శి ముక్తియార్, టీడీపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు తొండపునాటి రమేష్, టీడీపి నాయకులు భక్తవత్సలం నాయుడు, వేలూరు మారుతి నాయుడు, ఎస్ఎం భాష, కొత్తకోట ఖాసిం, ఈడిగ నాగభూషణం, పెద్దన్న, బోయపాటి బాలప్ప, గోపాల్ గౌడ్, కదిరప్ప, రాయల్ మధు, వెంకటరాముడు, బోయ అంజి, జయరామ్ నాయక్, పోతలయ్య, ఉప్పర ఆది, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, బిసి కార్పొరేషన్ల డైరెక్టర్లు పరమేష్, పి ఎల్ ఎన్ మూర్తి, కొండన్న, మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సైపుద్దీన్, ఇస్మాయిల్, ఓంకార్ రెడ్డి, తాటి మధు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన సామాజిక అవకాశాలు

**అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న**



**కూడేరు మేజర్ న్యూస్:** కూడేరు మండలం గొట్టుకూరు గ్రామపంచాయతీ నందు శుక్రవారం ఎస్సీ కాలనీ యందు సివిల్స్ రైట్స్ డేను అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న శుక్రవారం నిర్వహించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,, పౌర హక్కుల ద్వారా సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన సామాజిక అవకాశాలు ఉన్నాయని తెలిపారు, ప్రతి ఒక్క పౌరుడు తమ హక్కులను పొందాలి అని తెలిపారు, ప్రతి నెల చివరి దినమున పౌర హక్కుల దినోత్సవం ద్వారా ప్రజలకు హక్కుల గురించి అవగాహన కల్పిస్తాము అని తెలియజేశారు, ఓటు వేయడం న్యాయపరంగా సరైన విచారణ పొందడం ప్రభుత్వ సేవలు పొందడం ప్రభుత్వ విద్యాసంస్థల్లో పిల్లలను చదివించుకోవడం తదితర విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వి నుత్న, కూడే రు ఇంచార్జ్ తాసిల్దార్ మహబూబ్ భాష డిప్యూటీ తాసిల్దారు సూర్య ప్రతాప్ యాదవ్ విఆర్వోలు కుల్లాయి స్వామి ,పోలీస్ సిబ్బంది రమా నాయుడు , గొట్టు కూరు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# జిల్లా కలెక్టర్ను కలిసిన ఉప సర్పంచ్



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామంలో కలెక్టర్ వినోద్ కుమార్ పెన్షన్ పంపిణీ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన కలెక్టర్ వినోద్ కుమార్ ను ఉప సర్పంచ్ భాస్కర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు పంటసాగు కోసం సాగునీరు, పల్లెలో త్రాగునీరు,పలు అభివృద్ధి కార్యక్రమాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. అనంతరం కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపినట్లు ఆయన తెలిపారు.

# చదివిన పాఠశాలకు బడి రుణం తీర్చుకున్న పూర్వ విద్యార్థి ఆర్ మనోజ్ కుమార్.. రూ.10వేలు వితరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి పదవ తరగతి వరకు చదివిన విద్యార్థి ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఆర్ మనోజ్ కుమార్ చదువుకున్న బడి రుణం తీర్చుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా తన చదువుకున్న పాఠశాలకు 10,000 రూపాయల నగదును పాఠశాలకు ఇవ్వడం జరిగింది పాఠశాలకు రూ.10000లు ఇచ్చినందుకు ఎంఈఓ లు మల్లారెడ్డి, హరికృష్ణ ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ మరియు ఉపాధ్యాయలు, కమిటీ చైర్మన్ రుద్రయ్య అభినందించడం జరిగింది.

# పూర్వ విద్యార్థి వేముల శ్రీనివాస్ రూ.20వేలు వితరణ



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి పదవ తరగతి వరకు చదివిన విద్యార్థి శ్రీనివాస్ ఇంగ్లీష్ మీడియం కరస్పాండెంట్ వేముల శ్రీనివాస్ చదువుకున్న బడి రుణం తీర్చుకుందాం అనే కార్యక్రమంలో భాగంగా తన చదువుకున్న పాఠశాలకు 20,000 రూపాయల నగదును పాఠశాలకు ఇవ్వడం జరిగింది. పాఠశాలకు రూ.20000లు ఇచ్చినందుకు ఎంఈఓ లు మల్లారెడ్డి, హరికృష్ణ ప్రధానోపాధ్యాయులు వెంకట ప్రసాద్ మరియు ఉపాధ్యాయలు, కమిటీ చైర్మన్ రుద్రయ్య అభినందించడం జరిగింది.

# బాధితురాలికి అరుదైన ఏబి పాజిటివ్ రక్తం అందించిన రక్తదాతలు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణానికి చెందిన అనారోగ్యంతో ఉన్న బాధితురాలకి శనివారం అరుదైన ఏబీ పాజిటివ్ రక్తాన్ని అందించి అందరూ మన్ననలు పొందారు రక్తదాతలు పట్టణానికి చెందిన నూర్, గుంతకల్లుకు చెందిన రాజేష్. పట్టణంలోని ఎస్ఎల్ఎన్ కాలనీకి చెందిన బాధిత మహిళకు అత్యవసరంగా ఏ బి పాజిటివ్ రక్తం అవసరమని డాక్టర్లు కుటుంబ సభ్యులకు తెలిపారు. వారు అరుదైన ఏబీ పాజిటివ్ రక్తం కోసం పలుచోట్ల వెతికినా ఎక్కడా దొరకలేదు. చివరి ప్రయత్నం గా ఆపద్బాంధవ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు వేల్పుల మురళి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన స్థానిక ట్రస్టు సభ్యులు నూర్, గుంతకల్లుకు చెందిన రాజేష్ కు తెలుపగా వారు తక్షణమే స్పందించారు. హుటాహుటిన గుంతకల్ కు వెళ్లి గోపి బ్లడ్ బ్యాంకు వారికి తమ రక్తాన్ని దానం చేశారు. అవసరానికి అరుదైన ఏబీ పాజిటివ్ రక్తాన్ని అందించడం గొప్ప విషయమని బాధితులు హర్షం వ్యక్తం చేశారు. రక్త గ్రహీత కుటుంబ సభ్యులు రక్తం సేకరణలో తమ వంతు సహకరించిన ఆపద్బాంధవ ట్రస్టుకు, రక్త దాతలు నూర్, రాజేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపద్బాంధవ ట్రస్టు సభ్యులు జిల్లాలో సంజీవని వంటి వారిని వారి సేవలను కొనియాడారు.

# పోలీస్ శిక్షణలో ఎస్ఐ మంజునాథ్కు గోల్డ్ మెడల్



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రమనేపల్లి గ్రామానికి చెందిన రైతు ఆంజనేయులు, సాలమ్మ కుమారుడు బోయ మంజునాథ్ 2023 ఎస్సై పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి అనంతపురం పోలీస్ అకాడమీలో ఎస్సై శిక్షణ పూర్తిచేసుకుని శనివారం అనంతపురం పోలీస్ అకాడమీలో రాష్ట్ర హోంశాఖ మంత్రి అనిత, రాష్ట్ర డిజిపి హరీష్ గుప్త వీరి చేతులమీదుగా ఔట్డోర్, ఓరల్ టాపర్ గా నిలిచినందుకు అలాగే సీఎం పిస్తాల్ (గన్) విన్నర్ గా మరియు గోల్డ్ మెడలిస్ట్ అవార్డు అందుకున్నందుకు, అవార్డులు అందుకుని బెలుగుప్ప మండలానికి, రమనేపల్లి గ్రామానికి పేరు తెచ్చిన ఎస్సై మంజునాథకు గ్రామ సర్పంచ్ రమేష్ అభినందనలు తెలిపారు. అలాగే రైతు కుటుంబంలో పుట్టి పట్టుదలతో ఎస్సై జాబ్ సంపాదించి శిక్షణ పూర్తి చేసుకుని త్వరలో ఎస్ఐగా బాధ్యతలు చేపడుతున్న మంజునాథ్ కు స్థానిక నాయకులు రామాంజనేయులు, జయంపణి, అనిల్ కుమార్, నారాయణస్వామి, జగన్, మల్లి అభినందనలు తెలిపారు.



## వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి పల్లకి సేవ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రసిద్ధ దేవాలయం పెన్నహెూ బిలం శ్రీ లక్ష్మీనరసిం హస్వామి వారి పల్లకి సేవ అత్యంత వైభవం గా, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ, భక్తిశ్రద్ధలతో వేడుకగా నిర్వహించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు ఆదేశాల మేరకు ఆలయ ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు మయూరం బాలాజీ చార్యులు శనివారం వేకువ జామునే శ్రీ లక్ష్మీనరసింహస్వామి మూల మూర్తికి విశిష్ట పూజలు జరిపారు. స్వామివారికి పంచామృతాభిషేకం, సుగంధ పుష్పాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు జరిపారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి, వారికి తీర్థప్రసాదాలు అందజేశారు. సాయంత్రం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకిపై కొలువు దీర్చారు. తదుపరి సతీ, సమేత శ్రీవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవముత్తులను భాజా భజంత్రీలు నడుమ ఆలయము చుట్టూ ప్రదక్షిణలు జరిపారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రాకారోత్సవం నిర్వహించి, తదనంతరం ఉత్సవమూర్తులను భక్తుల దర్శనార్థం ఆలయ ముఖ మంటపములో కొలువు దీర్చారు. మధ్యాహ్నం స్వామి దర్శనార్థం హాజరైన సమస్త భక్త జనానికి అన్న ప్రసాద వితరణ కొనసాగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది దీపక్, లీలావతి, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తజనం పాల్గొన్నారు.

## భళా యజ్ఞశ్రీ..

### జిల్లాలో మొట్టమొదటి లేడీ ట్రైని పైలెట్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలోనే మొట్టమొదటి లేడీ ట్రైని పైలెట్ గా గుర్రం ప్రతాప్ చౌదరి కుమార్తె గుర్రం యజ్ఞశ్రీ ఖ్యాతి వహించింది. మణిపూర్ ఎయిర్ ఫోర్సు రెజిమెంట్, ఎన్ఐటి మణిపూర్ లో బిటెక్ మూడవ సంవత్సరం సిఎస్ఇ చదువుతున్న యజ్ఞశ్రీ బహుముఖ ప్రజ్ఞాశా లిగా రాణిస్తోంది. జూడో లో రాష్ట్రస్థాయి లో బంగారు పతకం కైవసం చేసుకోవడంతో పాటు రైఫిల్ షూటింగ్ లో సౌత్ ఇండియన్ బ్యాచ్ టాపర్ గా నిలవడం అనంత జిల్లాకే గర్వకారణం. ఇదే క్రమంలో ఆమె ఉమ్మడి అనంతపురం జిల్లా మొట్టమొదటి మహిళ ట్రైనింగ్ పైలెట్ గా ఖ్యాతి వహించడం పట్ల ఆమెకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## కనేకల్లుకు కేదర పీఠం జగద్గురువు రాక



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కేదర పీఠం జగద్గురువు శ్రీశ్రీశ్రీ భీమ శంకర లింగ మహా స్వాములు మార్చి 5వ తేదీన కనేకల్లు కు విచ్చేస్తున్నట్లు వీరశైవ సంఘం సభ్యులు సరభన్నగౌడ ఒక ప్రకటనలో తెలిపారు. సందర్భంగా శరభన్న గౌడ్ మాట్లాడుతూ కనేకల్లు వీరశైవ సంక్షేమ సంఘం సభ్యులు ఆహ్వానం మేరకు మార్చి 5వ తేదీన కనేకల్లుకు స్వామి వారు వస్తున్నారు అన్నారు. మార్చి 5 బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు కనే కల్లు క్రాస్ నుండి శ్రీశ్రీశ్రీ భీమ శంకర లింగ మహా స్వాములను ఆహ్వానించి కనేకల్ క్రాస్ నుండి కనేకల్ పట్టణం వరకు బైక్ ర్యాలీతో పట్టణ పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం స్వామివారి ప్రవచనాలు ప్రసాద వినియోగం దేవి అమ్మవారు ఆహ్వానం మేరకు నిర్వహిస్తున్నారు అని వారు తెలిపారు కనేకల్ మండలంలోని వీర శైవ సభ్యులు స్వామివారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందాలని కోరారు.





### అనంతలో జాతీయ స్థాయి మానసిక వైద్యంపై

## నిరంతర వైద్య విద్య సదస్సు

**అనంతపురం సైకియాట్రిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో సదస్సు**

**సదస్సుకు హాజరైన మానసిక వైద్యుల సంఘం జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ సవిత మల్హోత్రా**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఈనెల ఒకటి రెండవ తేదీలలో అనంత పురంలోని ఆర్ కన్వెన్షన్ సెంటర్లో జాతీయస్థాయి మానసిక వైద్యుల నిరంతర వైద్య విద్య సదస్సు అనంతపురంలోని ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు,కేరళ, కర్ణాటక, పాండిచ్చేరి, ఢిల్లీ ఇతర ఉత్తర భారతదేశం నుంచి 300 మందికి పైగా మానసిక వైద్యులు హాజరవడం విశేషం. మానసిక వైద్యుల సంఘం జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ సవిత మల్హోత్ర ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం ఆంధ్రప్రదేశ్ మానసిక వైద్యుల సంఘానికి దక్కిన గౌరవం అని డాక్టర్ ఎండ్లూరి ప్రభాకర్ తెలిపారు. ఈ సంవత్సరం అత్యుత్తమ మానసిక వైద్యుల సంఘం విభాగంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయ పురస్కారం రావడానికి ఇక్కడ అనంత జిల్లాలో అనంతపురం సైకియాట్రిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ఇండ్లూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన, ప్రపంచ ఆత్మహత్యల నివారణ సదస్సులు, ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాలు, నిరంతర వైద్య విద్యా సదస్సులు, వివిధ వైద్య కళాశాలలకు స్వయంగా వెళ్లి అవగాహన కార్యక్రమాలు నిర్వహించటం జాతీయస్థాయిలో స్ఫూర్తిని నింపడంతో పాటు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జాతీయస్థాయిలో ప్రథమ బహుమతి సాధించడం జరిగిందని జాతీయ మానసిక వైద్యుల సంఘం అధ్యక్షురాలు డాక్టర్ సవిత మల్హోత్రా తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసిక వైద్యంలో వచ్చిన అత్యాధునిక వైద్య చికిత్సలు, ఆధునిక వైద్య విద్యలు, మానసిక శాస్త్రంలో పరిశోధనలు గురించి దేశంలోనే ప్రముఖ సైకియాట్రిస్టులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అత్యంత సోదాహరణంగా వివరించారు. రోజురోజుకీ పెరుగుతున్న మానసిక సమస్య లు, మానసిక ఒత్తిడి, ఆత్మహత్య నివారణ, యువత మత్తు బారిన పడకుండా నివారణ చర్యలు, డి అడిక్షన్ సెంటర్ల పనితీరులో మెరుగైన ఫలితాలు, సెల్‌ఫోన్‌లకు యువత బానిసవ్వడం, ఆన్లైన్ గేమ్స్ కు బానిసవ్వడం, మరుగున పడుతున్న మానవ సంబంధాలు, వంటి వివిధ అంశాలపై నిపుణులు చర్చించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైకియాట్రిస్టులు డాక్టర్ టి.పి సుధాకర్, డాక్టర్ ఎన్వి రమణారావు, డాక్టర్ జగదీష్, డాక్టర్ రఘురాం, డాక్టర్ వికాస్ మీనన్, డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ జి వి ఎస్ మూర్తి, డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, డాక్టర్ శరత్చంద్ర, డాక్టర్ రాధికా రెడ్డి, విశిష్ట అతిథులుగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు, ప్రభుత్వ సర్వజన వైద్యశాల సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## అడిగేవారే లేరని బరితెగింపు!!

▸▸ మొదటి పేజీ తరువాయి

### కమిటీనే లేదు అనామత్తు వైన్ షాప్‌కు అనుమతించిందెవ్వరు!





అనంతపురం క్లబ్‌కు ప్రస్తుతం ఎలాంటి కమిటీ లేదు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఎన్నికలు జరగాల్సి ఉంది. ఎందుకంటే అది ప్రభుత్వ ఆధీనంలో ఉన్న స్థలం. విశ్రాంత నగర ప్రముఖులు, ఉద్యోగులకు, పలువురు రాజకీయ నాయకులకు కాలక్షేపం కోసం ఏర్పాటు అయినదే అనంతపురం క్లబ్. అక్కడ ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు, పేకాట, మాదకద్రవ్యాలకు అవకాశం లేదు. గతంలో ఇక్కడ పేకాట ఆడుతూ, మాదకద్రవ్యాలు సేవిస్తున్నారన్న సమాచారం రావడంతో అప్పటి జిల్లా ఎస్పీ సత్య ఏసుబాబు ఏకకాలంలో దాడులు చేసి తనదైన రీతిలో చర్యలు తీసుకున్నారు. ఆ దాడుల్లో ఏకంగా ఒక ప్రజాప్రతినిధి తండ్రితో పాటు మరికొందరు ప్రముఖులు కొకైన్ తీసుకున్నారంటూ యావత్ మీడియా చూపించేలా బహిరంగ ఆరోపణలు వినిపించాయి. దీంతో ఆ క్లబ్ ను అప్పటినుండి మూసివేశారు. కూటమి ప్రభుత్వం రాగానే స్థానిక ప్రజా ప్రతినిధి అటువైపు చూడకపోవడంతో ఇక్కడ వ్యవహారం చాప కింద నీరులా తయారైంది. అనంతపురం క్లబ్ ప్రదేశంలో వైన్ షాప్ ఏర్పాటు చేయడమే కాకుండా, ఆ వైన్ షాప్ కు వెనుకవైపు మరో భవన నిర్మాణాన్ని అనుమతులు లేకుండా చేపడుతూ ఉండడం విశేషం. ప్రస్తుతం ఆ క్లబ్బుకు అక్కడ కమిటీని లేదు. అయినా ఓ వైసిపి నాయకుడు గుజిరి వ్యవహారాలు చేస్తూ క్లబ్బును గబ్బు చేయడానికి అన్ని విధాల ప్రయత్నిస్తున్నారని తెలిసింది.

### చూస్తూ మౌనంగా అర్బన్ ప్రజా ప్రతినిధి, జిల్లా కలెక్టర్ !

అనంతపురం క్లబ్బుకు ఎన్నికలు జరగని సమయంలో కమిటీ లేని పరిస్థితుల్లో జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో ఆ క్లబ్ ఉండాల్సి ఉంటుంది. ఆ క్లబ్ లో ఎలాంటి తప్పిదం జరిగినా అది ఆ నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధికి కూడా చెడ్డ పేరు. అలాంటిది అనుమతులు లేకుండా వైన్ షాప్ నిర్వహించడమే తప్పు, ఇది సరిపోదని దానికి వెనుక వైపు క్లబ్ స్థలంలోనే మరో అనధికారిక గది భవన నిర్మాణం చేపడుతూ ఉండడం విశేషం. ఈ వ్యవహారం అంతా ఆ ఇద్దరికి తెలిసే జరుగుతుందా?లేక అన్నీ తెలిసి వారు సైతం మౌనంగా ఉన్నారా? అన్న అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు పలువురు. ఇలాగే అన్నీ తెలిసి వారు మౌనంగా ఉంటే గతంలో జరిగిన ఆ అసాంఘిక కార్యకలాపాలు మళ్లీ పునరావృతం కావడం తథ్యమని పలువురు అనంత ప్రజానీకం ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, అర్బన్ నియోజకవర్గ ముఖ్య ప్రజాప్రతినిధి స్పందించి అక్కడి అనధికారిక కట్టడాన్ని నిలుపుదల చేయడమే కాకుండా ఆ వైన్ షాపును మరో చోటికి తరలించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## వామ్మో దోమలు!!

**కనేకల్లు పేరు చెబితేనే భయపడుతున్న ప్రజలు**

**దోమల నివారణలో అధికారుల చర్యలు శూన్యం**

**ఆరు దాటితే దోమల దాడి**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ప్రతి ఊరు ఏదో ఒక దానిలో గుర్తింపు ఉంటుంది. అలాగే కనేకల్లు కూడా దోమలకు ప్రసిద్ధ చెందింది. కనేకల్ పేరు చెబుతానే వామ్మో దోమలు అంటూ భయభ్రాంతులను చెందుతున్నారు. ప్రజలు కనేకల్ ప్రాంతంలో ఉంటున్న వారి బంధువులు ఇంటికి వచ్చి రాత్రి ఉన్నారంటే ఇక జన్మలో కనేకల్ లో రాత్రి బస చేయరు. నివారించడంలో అధికారులు పూర్తిగా విఫలం చెందారు. ఇక ప్రజా ప్రతినిధులు చుట్టూ చుపగా పంచాయతీ కార్యాలయానికి సర్పంచ్ వస్తూ ఉంటారు, సొంత వ్యాపారాల్లో బిజీబిజీగా ఉంటున్నారు. అటు అధికారులు పట్టించుకోక ఇటు ప్రజా ప్రతినిధులు పట్టించుకోక॰ రాత్రి ఆరు గంటలు దాటిందంటే బయట కూడా వచ్చే పరిస్థితి లేదు. పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ ఎక్కడే మురుగుతుండడం వలన దోమలు వ్యాప్తి చెంది వివిధ రోగాలబారిన పడుతున్నారు. గతంలో ప్రభుత్వ అధికారులు గానీ ప్రభుత్వ హెల్త్ సిబ్బంది గానీ పంచాయతీ అధికారులు గానీ దోమలపై దండయాత్ర అని ప్రోగ్రాం తో పట్టణములను ప్రతి గ్రామంలోనూ పారిశుధ్యం తలెత్తకుండా క్లీన్ అండ్ గ్రీన్ గా చేపట్టేవారు. ప్రతిరోజు ఏదో ఒక గ్రామంలో ప్రోగ్రాం ఉండేది ఇప్పుడు అలాంటిదేమీ లేదు, ఎటు చూసినా పట్టణంలోనూ పల్లెల్లోనూ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండడం వలన నిరంత రోడ్డుపైకి వచ్చి దోమలు వ్యాప్తి చెంది ప్రజలు రోగాలతో పత్రి పాలవుతున్నారు. విషయాన్ని సిపిఐ సహాయ కార్యదర్శి సర్మాస్ కూడా శనివారం ఈఓ కి దోమలను నివారించండి పరిసరాలను డ్రైనేజీలను శుభ్రంగా ఉంచాలని విన్నవించినట్టు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దోమలను నివారించడానికి చర్యలు చేపట్టాలని పలు కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## పెద్దవడుగూరు ఎస్బి కానిస్టేబుల్ రామరాజుపై హెూంమంత్రికి ఫిర్యాదు



అనంతపురం మేజర్ న్యూస్ : పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్బి కానిస్టేబుల్ రామరాజు పై రాష్ట్ర హెూం శాఖ మంత్రి వంగలపూడి అనితకు పెద్దవడుగూరు కు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వివిధ పత్రికలలో ప్రచురితమైన ఎస్ బి కానిస్టేబుల్ అవినీతి అక్రమాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు వ్యవహారాలను చేరవేస్తున్న అంశానికి సంబంధించి సమగ్ర నివేదికను రాష్ట్ర హెూం శాఖ మంత్రి కి విన్నవించారు. గత ఐదేళ్ల కాలంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని సృష్టించిన అరాచకాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఆమెకు వివరించారు. అధికారం పోయిన తర్వాత ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ఇప్పటికీ తన వ్యవహారాలను మార్చుకోకుండా ఎప్పటికప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు అండగా నిలుస్తూ వ్యవహారాలను మొత్తం తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆమెకు వివరించారు. ఈ అంశానికి సంబంధించి పోలీసు బాసు కు కూడా తెలియజేసిన ఆయన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గురించి ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె రామ రాజు పై శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని 29, 30 వార్డుల పరిధిలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా ప్రతి లబ్ధిదారు ఇంటి వద్దకు వెళ్లి ఎమ్మెల్యే పింఛన్లు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, టిడిపి నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు : ఎస్పీ



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లాలో శనివారం ఉదయం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు నేపథ్యంలో జిల్లాలో ఇంటర్మీడియట్ వ్రాత పరీక్షలలో అభ్యర్థులకు ఎలాంటి ఆటంకా లు కలగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు విధులు నిర్వహించారు. పరీక్షలు పూర్తయ్యేవరకు అధికారులు మరియు సిబ్బంది అందరు అప్రమత్తంగా విధులు చేపట్టారు. అభ్యర్థులకు నిర్దేశించిన సమయం లోపు కేంద్రాలలోనికి అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రానికి పంపారు . ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు విధులు నిర్వహించారు.

## పింఛన్ల పంపిణీ



శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలం గుమ్మేపల్లి గ్రామ పంచాయతీలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సర్పంచ్ దేగల లలితమ్మ పాల్గొన్నారు.సర్పంచ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నాగరాజు,నవీన్, దేగల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కరించిన సర్పంచ్
### - కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని తలమండ్ల వాండ్ల పల్లి గ్రామం ఉప్పార్లపల్లి యందు పైపులైను పగిలిపోయి మురు గునీరు అధికమవ డంతో దోమలు బెడద తో గ్రామస్తులు తీవ ఇబ్బందులు పడుతుం దేవారు. సమస్య పరిష్కారం కొరకు సర్పంచ్ జొన్న హర్షవర్ధన్ నాయుడు దృష్టికి తీసుకువెళ్లగా.. ఆయన వెంటనే స్పందిస్తూ. ఉప్పార్ల పల్లిలో కార్యదర్శి విజయ్ కుమార్ తో కలిసి పర్యటించారు. సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దగ్గర ఉండి పైప్లైన్ నిర్మాణం, మరమ్మత్తు పనులు, బ్లీచింగ్ నిర్వహిం చారు. సమయానికి స్పందించి సమస్య పరిష్కారానికి కృషిచేసిన సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడుకు, కార్యదర్శి విజయ్ కు గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపా రు. గ్రామంలో ఎటు వంటి సమస్య ఉన్న తమ దృష్టికి తేవాలని సర్పంచ్ హర్షవర్ధన్ నాయుడు హామీని చ్చారు.

# మొదటి ఏడాదిలోనే సూపర్ సిక్స్ హామీలన్నీ అమలు
### - మే నెలలో తల్లికి వందనం, రైతు భరోసా సాయం అందజేత
### - రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాలను ఆకట్టుకుంది - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



కదిరి, మేజర్ న్యూస్: రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరం లోనే సూపర్ సిక్స్ హామీలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక విధ్వంసం నుంచి బయటపడి అభివృద్ధి వైపు సాగించేలా బడ్జెట్ను రూపొందించడం జరిగిందని పేర్కొ న్నారు. బడ్జెట్ మూడు లక్షల కోట్లకు పైగా ప్రవేశ పెట్టడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలపై చిత్తశుద్ధి, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు నమ్మకాన్ని ప్రతిబింబించేలా బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగిందని తెలియజేశారు. బడ్జెట్ నందు రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాల వారికి పెద్దపీట వేస్తూ 45 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోని సూపర్ సిక్స్ హామీలను అమలు చేయడం జరుగుతుందని, అందులో భాగంగానే మే నెలలో తల్లికి వందనం, రైతు భరోసా పథకాలు అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. అలాగే త్వరలోనే మహిళలకు సైతం ఉచిత బస్ ప్రయాణం అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే వివరించారు. వైసిపి కి ప్రజలు ప్రతిపక్ష పార్టీ హెూదాను కూడా ఇవ్వలేదని, జగన్మోహన్ రెడ్డి అబద్దాలు చెప్పడం మానుకోవాలని హితవుపలికారు. కదిరి నియోజక వర్గంకు సంబంధించి జనవరి మాసంలోనే పంపడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. శుక్రవారం జీవో సైతం విడుదల చేశారని, తాము పంపిన ప్రతిపా దనల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే తెలిపారు. రానున్న రోజుల్లో కదిరి నియోజకవర్గంలో ఎప్పుడు చూడలేనంత అభివృద్ధి సంక్షేమాన్ని చేసి చూపు తామని, నియోజకవర్గంలోని ప్రతి చెరువుకు నీటిని నింపుదామని తెలియజేశారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన ఆర్డీఓ



అగళి మేజర్ న్యూస్: స్థానిక ఆదర్శ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు శనివారం నిర్వహించిన తెలుగు పరీక్షను ఆర్డిఓ ఆనంద్ కుమార్ తహసిల్దార్ సుబ్బారావు ఆకస్మిక తనిఖీ చేశారు. అగళి,రోళ్ళ మండలా ల నుంచి ప్రభుత్వ,ప్రైవేటు కళాశాలలో చదువుతున్న విద్యార్థులు 206 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా 10 మంది గైర్హాజరైనట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ఆనంద్ కుమార్,తహసిల్దార్ సుబ్బారావు,చీఫ్ సూపరిన్ టెండెంట్ ప్రిన్సిపల్ జాఫర్, డిపార్టెంటల్ అధికారి మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీలో అలసత్వం వద్దు : ఆర్డీఓ



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలంలోని ఎంపీడీఓ కార్యాలయం లో ఎన్టీఆర్ పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఆర్డీఓ కేశవ నాయుడు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పింఛన్ల పంపిణిలో అలసత్వం వద్దని సూచించారు. పింఛన్ల పంపిణీ సమర్థత, లబ్ధిదారులకు అందుతున్న సేవలపై ఆర్డీఓ క్షుణ్ణంగా సమీక్షించారు. పింఛన్ల పంపిణీలో ఏవైనా సమస్యలు ఎదురవుతున్నాయా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామసుబ్బారెడ్డి, ఎంపీడీఓ గంగావతి, తహశీల్దార్ అరుణకుమారి, వెలుగు ఏపీఎం తిప్పమ్మ, పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం
### - యువకుడు దుర్మరణం... మరొకరి పరిస్థితి విషమం





కదిరి, మేజర్ న్యూస్: మున్సిపల్ పరిధిలోని కుటాగుల్లలోని పులివెందుల క్రాస్ వద్ద ఆర్టీసీ ఇంద్ర బస్సు ద్విచక్ర వాహనం ఢీకొని శనివారం ఢీ కొన్నాయి. ఈ ప్రమా దంలో కుటాగుళ్ళకు చెందిన దాదా పీర్ (24) అక్కడికక్కడే మృతి చెందగా, మరో యువకుని పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు, పోలీసులు వివరాల మేరకు కుటాగుళ్ళకు చెందిన దాదాపీర్, బామ్మర్ది సైయద్ బాషా స్థానిక బ్లూ మూన్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాస్తున్నాడు. పరీక్షలు ముగించుకున్న అనంతరం తన మామ అయిన దాదా పీర్, సయ్యద్ బాషా ద్విచక్ర వాహనంపై తీసుకొని రావడానికి బ్లూ మూన్ స్కూల్ వద్దకు వెళ్లాడు. అక్కడ ఇద్దరు ద్విచక్ర వాహనంపై కుటా గుళ్ళకు వస్తుండగా పులివెందుల క్రాస్ వద్దకు రాగానే కదిరి నుండి పులివెందులకు వెళ్లే ఇంద్ర బస్సును ఒక్కసారిగా వేగంగా వెళ్లి ఢీకొట్టారు. ఈ సంఘటనలో దాదా పీర్ అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన సయ్యద్ భాషను కదిరి ఏరియా వైద్యుల ఆదేశాల మేరకు మెరుగైన వైద్యం కోసం అనంతపురం లోకి ఆసుపత్రికి తరలించిగా పరిస్థితి విష మంగా ఉన్నట్లు సమాచారం. చదువుకుంటున్న యువకుడు పరిస్థితి విషమంగా ఉండడం నెల కిందట వివాహమైన యువకుడు మృతి చెందడంతో ఆ కుటుంబాల్లో విషాద ఛాయలు నెలకొ న్నాయి. మృతి చెందిన దాదా పేరు పోస్టుమార్టం నిమిత్తం కదిరి ఏరియా ఆసుపత్రికి తరలిం చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ పోలీసులు తెలిపారు.

# పలు వార్డుల్లో పెన్షన్ పంపిణీ
### - మున్సిపల్ చైర్మన్ డిఇ రమేష్ కుమార్, కమిషనర్ సంగం శ్రీనివాసులు

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు పురపాలక సంగం పరిధిలో 6వ వార్డు దర్మపురంలో శనివారం ఇంటి ఇంటికి వెళ్లి సచివాలయం సిబ్బంది తో కలిసి లబ్ధిదారులు వృద్ధులకు పెన్షన్ పంపిణీ చేసిన మునిసిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు, అనంతరం పలు వార్డులలో పర్యటించిన మున్సిపల్ చైర్మన్, కమిషనర్, ఈ సందర్భంగా నాలుగో వార్డ్ చైతన్య నగర్, రోడ్లు కాలు సెంటెన్షన్ స్ట్రీట్ లైటింగ్ నీటి సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకుని వెంటనే డ్రైనేజ్ తొలగించి కాలువ నీళ్లు పోయే విధంగా ఏర్పాటు చేశారు. గురించి ప్రజలును అడిగి తెలుసుకుని సమస్యలు వెంటనే పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులకు తెలిపారు అలాగే డ్రైనేజీలను సీటును తొలగించి కాలువ నీళ్లు పోయే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగో వార్డ్, ఆరో వార్డు,



కూటమి నాయకులు, సచివాలయం సిబ్బంది, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసి తీరుతాం

**-జూన్ నుంచి తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ అమలు**
**-చేసిన తప్పులకు శిక్షలు తప్పవు - మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని మాగే చెరువు పంచాయితీ లో పెన్షన్లు, సిసి రోడ్లు ప్రారంభోత్సవానికి మంత్రి సవితమ్మ హాజరైయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, సూపర్ సిక్స్ పథకాలన్నింటినీ అమలు చేసి తీరుతామని, దీనిలో భాగంగా వచ్చే విద్యా సంవత్సరం నుంచి తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎందరు విద్యార్థులుంటే అందరికీ ఏడాదికి రూ.15వేలు అందజేస్తామని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి స్పష్టం చేశారు. అన్నదాత పథకాన్ని కూడా జూన్ లోనే అమలు చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల ఎనిమిదో తేదీన మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా 85 వేల మంది మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. శనివారం సోమందేపల్లి మండలం మాగెచెరువులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, రూ. 12 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు ను మంత్రి ప్రారంభించారు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ప్రతి హామీని తు.చ. తప్పకుండా అమలు చేస్తామని స్పష్టంచేశారు. త్వరలో నూతన రేషన్ కార్డులు అందజేయనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన జగన్ రాయలసీమలో ఒక్క సాగునీటి ప్రాజెక్టు కూడా చేపట్టలేదని, కనీసం కాలువల్లో తట్ట మట్టి కూడా వేయలేదని మంత్రి సవిత మండిపడ్డారు. రాంపురం పుట్టినిల్లయితే, మాగెచెరువు తనకు మెట్టినిల్లు అని మంత్రి సవిత అభిప్రాయపడ్డారు. గడిచిన ఎన్నికల్లో ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయకపోయినా మాగెచెరువు వాసులు తనకు అత్యధిక మెజార్టీ కట్టబెట్టారన్నారు.

**జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి**

పెనుకొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించనున్న ఇండియన్ డిజైన్స్ జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సవిత కోరారు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన వారికి టైలరింగ్ లో శిక్షణ ఇచ్చి, రూ.13వేల జీతంతో పాటు ఇంటెన్సివ్ కూడా ఇస్తారని మంత్రి వెల్లడించారు. యువతతో పాటు మహిళలు కూడా ఈ జాబ్ మేళాను వినియోగించుకోవాలన్నారు.

# పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న ఎంపీ

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గోరంట్ల మండలంలోని చొండూరి వాండ్ల పల్లి లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కె పార్థసారధి పాల్గొన్నారు. అనంతరం పార్లమెంటు సభ్యులు బీకే పార్థసారథి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలోనూ రూ.4 వేల పెన్షన్ల అందజేయడం లేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతూ సీఎం చంద్రబాబునాయుడు సాధారణ పెన్షన్లను రూ.3వేల నుంచి రూ.4 వేలకు, దివ్యాంగుల పెన్షన్లను రూ.3 వేల నుంచి రూ.6 వేలకు, దీర్ఘకాలిక వ్యాధితో బాధపడేవారికి రూ.15వేల వరకు పెన్షన్లు పెంచారన్నారు. ఒకటో తేదీన ఉదయమే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు అందజేస్తున్నామన్నారు. ఒకటో తేదీ ఆదివారం అయితే, ముందు రోజే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమ్మవారి పల్లి పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,



కార్యకర్తలు తదితరులు పార్లమెంట్ కార్యదర్శి దేవా నరసింహప్ప, మండల ప్రధాన కార్యదర్శి ఆశ్వర్థ రెడ్డి, గంగి రెడ్డి, నీలకంఠ రెడ్డి, ఉపసర్పంచ్ కమలాకర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి, రవి, వెంకట రంగా రెడ్డి, నరేంద్ర రాయల్, లక్ష్మీ నరసు, ఫిరోజ్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు ఇచ్చిన వినతులను సకాలంలో పరిష్కరిస్తాం

**- మంత్రి సవితమ్మ**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో తన క్యాంపు కార్యాలయంలో పెనుకొండ మండలంలోని గుట్టూరు, మునిమడుగు, దుద్దేబండ, వెంకటగిరి పాళ్యం, ఎర్రమంచి పంచాయతీ ల నుండి ప్రజాసమస్యలపై మంత్ సవితమ్మ అర్జీలు స్వీకరించారు. అర్జీల్లో అత్యధికంగా భూ సమస్యలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ లు తొలగించిన పెన్షన్లను పునరుద్ధరించాలని కోరగా అర్హులయిన ప్రతి ఒక్కరికి లబ్ది చేకూర్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్ని సమస్యలను సంబందిత శాఖల అధికారులకు బదలాయించారు. వాటిని వెంటనే పరిష్కరించాలని అధికారులకు మంత్రి తెలియచేశారు. అనధికారిక లేఔట్లు వేస్తే చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులకు మంత్రి సవిత ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ సంజీవయ్యా, ఆర్డీవో ఆనందరావు, ఎమ్మార్వో, ఎంపీడీవో, పలు శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువ రైతు మృతి

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** నేల తల్లిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న యువ రైతుకు విద్యుత్ తీగలు ప్రాణాలు తీశాయి. గోరంట్ల మండలంలోని బూచేపల్లి గ్రామంలో కాపురం ఉంటున్న మొరంపల్లి గ్రామానికి చెందిన శివప్ప (33) అను యువకుడు తన కుటుంబ సభ్యులతో కలిసి భూమిలో బోరు వేసి పంట సాగు చేయడానికి అదును చేస్తున్న క్రమంలో విద్యుత్ తీగలు తగిలి కరెంట్ షాక్ గురై మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. రైతు శివప్ప ఉదయం బోరు వద్దకు వెళ్లి విద్యుత్ తీగలు భూమిపై ఉండడంతో ప్రమాదం జరుగుతుందని కట్టెలు నాటుతూ పైన కట్టడానికి ప్రయత్నం చేస్తుండగా ఒకచోట సర్వీస్ వైరు తెగి చేతికి తగలడంతో అక్కడికక్కడే కరెంట్ షాక్ కు గురై మృతి చెందాడు. అయితే చుట్టుప్రక్కల వారు కొంతసేపటి తర్వాత చూసుకొని కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి ఆసుపత్రికి తరలించాలని ప్రయత్నం చేయగా అప్పటికే మృతి చెందినట్లు గమనించారు. కాగా మృతుని భార్య రేణుక ఫిర్యాదు మేరకు సీఐ బోయ శేఖర్ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం మృతదేహాన్ని పెనుగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు మీడియాకు తెలిపారు.



## 95శాతం పింఛన్లు పంపిణీ

**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలో 40వ వార్డులలో 95శాతం పిం ఛన్లను పంపిణీ చేసినట్టు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వార్డులలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కమిషనర్ ఆకస్మికంగా తనిఖీచేశారు. దీంతో 23వ వార్డులో కమిష నర్ పింఛన్లను స్వయంగా పంపిణీచేశారు. 18,067 మందికి రూ7 కోట్ల 85 లక్షల 67వేలు పంపిణీ చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. మిగిలిన వాటిని సోమవారం పంపిణీచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీపీఓ పెనుబోలు బాస్కర్ రాయల్, 23వ వార్డు టీడీపీ ఇన్చార్జ్ అద్రమహేశ్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



## అమరవీరులకు నివాళులు

**ధర్మవరం మేజర్ న్యూస్:** ఎస్సీవర్గీకరణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నాయకులు శనివారం ఘణ నివాళులర్పించారు. ఈ మేరకు ముందుగా డాక్టర్ అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలకు ఎమ్మార్పీఎస్ జాతీయనాయకులు నరేంద్రబాబు, జిల్లా ఉపాధ్యక్షుడు సిరిడిబూదెప్ప ఆధ్వర్యంలో నాయకులు పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఎస్సీవర్గీకరణ కోసం ప్రాణాలు అర్పించి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలోఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సాకే నాగరాజు, నాయకులునారాయణ, సుధాకర్, తాడిమర్రి రామాం జినేయులు, లక్ష్మీ నారాయణ, పూజారిపెద్దన్న, రామకృష్ణ, నరసింహులు, నల్లప్ప, రామాంజి పాల్గొన్నారు



## మహిళలను గౌరవిద్దాం.. దేశ ప్రాభవాన్ని పెంచుదాం..

**-మహిళా వారోత్సవాల ర్యాలీ..**



**రామగిరి మేజర్ న్యూస్:** మహిళలను గౌరవిద్దాం.. దేశ ప్రాభవాన్ని పెంచుదాం అని మండల ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాభవాని పేర్కొన్నారు. అంత ర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా శనివారం మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా భేటీ బచావో బేటి పడావో అంటూ ర్యాలీని సాగించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాభవాని మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వారోత్సవాల సందర్భంగా ర్యాలీ నిర్వహించడం జరిగిందని ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం బాల్య వివాహాలను అరికట్టడం, సమాజంలో స్త్రీల ప్రాముఖ్యతను గూర్చి ప్రజలలో అవగాహన కల్పించడం కోసమే ఈ ర్యాలీని నిర్వహించామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగనవాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో ఐదో తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోండి

**-ప్రిన్సిపాల్ రామకృష్ణ**



**రామగిరి మేజర్ న్యూస్:** బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టబడిన మహాత్మ జ్యోతిరావు పూలే పేరూరు గురుకుల పాఠశాలలో 5వ తరగతికి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరుతున్నాము అని పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేసారు. ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ పేరూరు పాఠశాల యందు 5వ తరగతిలో 80సీట్లు ఉన్నాయని మర్చి 15వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలాగ దరఖాస్తు చేసుకునే వాళ్లకు కావాల్సిన సమాచారాన్ని వెబ్సైట్లో అందుబాటులో ఉంచారని ఆయన తెలిపారు.. ఇతర వివరాలకు 9985609713 నంబర్ ను సంప్రదించవలసిందిగా ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు.

## భూ సమస్యల పై ఆర్డిఓ సువర్ణ విచారణ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** రైతులకు సంభందించిన భూ సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఆర్డీఓ కోర్టుకు వెళ్లారు. దీంతో 16 కేసులు వుండటంతో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ గోరంట్ల పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయంలో రైతులను పిలిపించి భూ రికార్డులను పరిశీలించి, విచారణ చేపట్టారు. రైతులు భూములకు సంబంధించిన రికార్డులు తీసుకొని రావాలని సూచించారు. అనంతరం కార్యాలయంలోని రికార్డులు తనిఖీ చేశారు.

## జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు ప్రారంభం

### - ఇంటర్ పరీక్ష కేంద్రంను పరిశీలించిన తహశీల్దార్



లేపాక్షి,మేజర్ న్యూస్ : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు జరుగుతున్న ఇంటర్ పరీక్షా కేంద్రం ను శనివారం తహసీల్దార్ సౌజన్య లక్ష్మి పరిశీలించారు. అనంతరం పరీక్షలు రాస్తున్న విద్యార్థులపై ఆరా తీశారు. పరీక్షా కేంద్రంలో 252 మంది విద్యార్థులకు గాను 12 మంది విద్యార్థులు హాజరు కాలేదు. అలాగే మామిడి మాకు పల్లి గ్రామంలో ఎఫ్ సి షాపును తనిఖీ చేశారు. సమయానికి రేషన్ ఇస్తున్నారా? వివరాలను ఆమె తెలుసు కున్నారు. సరుకుల నాణ్యత పై వినియోగదారులను తో తెలుసుకున్నారు.

## వీరాంజనేయ పల్లి వద్ద వ్యక్తి అనుమానాస్పద మృతి



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండలం వీరాంజనేయ పల్లి వద్ద మామిడి తోటలో వ్యక్తి అనుమానాస్పద మృతి కలకలం రేపుతోంది. మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ఆత్మహత్య చేసుకున్నాడా హత్య చేసి మృతదేహాన్ని ఇక్కడ పడేశారా అన్న కోణంలో దర్యాప్తు చేపట్టారు. బుక్కపట్నం మండలం కొత్తకోటకు చెందిన నగేష్ కొంతకాలంగా వెంగళమ్మ చెరువుకు వచ్చి జీవనం సాగిస్తుండేవాడు. ఈ నేపథ్యంలోనే వీరాంజనేయ పల్లి సమీపంలో నగేష్ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. పోలీసులు మృతదేహాన్ని పరిశీలించి గొంతు కింద గాయం ఉండడంతో హత్య చేసి ఉంటారని భావిస్తున్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : ఇంటర్ పరీక్షలు శనివారం మొదటి రోజు స్థానిక జూనియర్ కళాశాలలో ప్రశాంతంగా నిర్వహించారు. ఈ పరీక్షలకు యోగి వేమన బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినిలు, స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు, జూనియర్ కళాశాల విద్యార్థులు మొత్తం 140 మంది హాజరు కావాల్సి ఉండగా ఒక విద్యార్థి గైర్హాజరైనట్లు చీఫ్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లు ఉదయ్ కుమార్, మురళి లు తెలిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ప్రశాంతంగా నిర్వహించారు. ఈ పరీక్షలను స్క్వాడ్ రామ్ రాజ్, సురేష్ తనిఖీ చేయడం జరిగింది. పరీక్షా కేంద్రం వద్ద పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## పెన్షన్లు పంపిణీ



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండలం పరిధిలో కోడిపల్లి గ్రామ పంచాయతీలో నూతనంగా మంజూరై నటువంటి రెండు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ గ్రామ సచివాలయం ఆవరణంలో పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమంలో విస్తర ణాధికారి ఆనంద్ కుమార్, ఎపీటీసీ గంగాధర్, మాజీ సర్పంచ్ నాగరాజు, లక్ష్మీనారాయణ ,డీలర్ రాజశేఖర్ రెడ్డి , అనంద్ రెడ్డి , గోపినాథ్ రెడ్డి, జయరామ్, బద్రీనాథ్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బడ్జెట్‌పై హర్షం వ్యక్తం



శింగనమల,మేజర్ న్యూస్ : కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై జనసేన పార్టీ శింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేసు,యువ నాయకులు తోట రామమోహన్ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పంచాయతీరాజ్ శాఖ కు , అన్నదాత సుఖీభవ, పేదలకు ఆరోగ్య భీమా,తల్లికి వందనం,దీపం పథకం ఇతర పథకాలకు నిధులు కేటాయించడంతో పాటు రైతాంగానికి ఉపయోగపడేలా వ్యవసాయ రంగానికి నిధులను కేటాయించడం పట్ల ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు కు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## పుణ్యక్షేత్రం యాగంటిని సందర్శించిన మాజీ ఎమ్మెల్సీ



మడకశిర, మేజర్ న్యూస్ : తెలుగు రాష్ట్రాలలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన యాగంటి ఉమామహేశ్వర స్వామిని తెదేపా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి శనివారం దర్శించారు. తొలుతగా ఆలయ అధికారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన అర్చకులతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుండుమల చంద్రప్ప,మాజీ సర్పంచ్ రాధమ్మ ఆంజనేయులు , నాయకులు, శివ స్వాములు, అర్చకులు , తదితరులు పాల్గొన్నారు.

# హోంశాఖ మంత్రి వంగలపూడి అనితకు ఘన స్వాగతం

### - ఎం.ఎస్.రాజు కుటుంబానికి హోంమంత్రి ఆత్మీయ పలకరింపు



మడకశిర, మేజర్ న్యూస్ : అనంతపురం పట్టణంలోని ఎమ్మెల్యే ఎంఎస్ రాజు నివాసం వద్ద శనివారం రాష్ట్ర హోంశాఖ మంత్రి ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజును కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించారు. పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన ఆమె ఎమ్మెల్యే ఎమ్మెస్ .రాజు నివాసానికి వెళ్ళి,ఎమ్మెల్యే రాజును, కుటుంబ సభ్యులను పలకరించారు. తొలుతగా ఆమెకు ఎం.ఎస్.రాజు కుటుంబ సభ్యులు, నాయకులు కలిసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మడకశిర నియోజకవర్గం లోని పలు అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ నిర్మాణం విషయాలపై ఆమె ఎం.ఎస్.రాజును అడిగి తెలుసుకున్నారు. మడకశిర నియోజకవర్గ అభివృద్ధి, అదేవిధంగా నియోజకవర్గం లో లా అండ్ ఆర్డర్, తదితర



విషయాల్లో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎమ్మెస్ రాజుకు ఆమె హామీ ఇచ్చింది. అనంతరం నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు తోడ్పాటును అందించాలని హోంమంత్రి వంగలపూడి అనితను ఆయన విన్నవించారు. అనంతరం ఎం.ఎస్.రాజు కుటుంబ సభ్యులతో కలిసి సరదాగా ఆమె ముచ్చటించి ఫోటోలు దిగారు. అనంతరం ఎమ్మెల్యే ఎంఎస్ రాజు ఏర్పాటు చేసిన మధ్యాహ్న విందులో భాగంగా హిందూపురం ఎంపీ బీకే పార్థసారథి, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటప్రసాద్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసమూర్తి, జిల్లా పార్టీ అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్ హాజరయ్యారు.ఈ . కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా నిర్మూలనపై ప్రజల్లో అవగాహన కల్పించాలి : ఆర్డీఓ

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : గిరిజన తండాలు,గ్రామీణ ప్రాంతాల్లో నాటు సారాయి తయారీ పై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలు సమస్యలను కొని తెచ్చుకోకుండా వాటిని మానుకొని ప్రశాంతమైన జీవితం గడపాలని ఆర్డీఓ సువర్ణ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో నవోదయం టు పాయింట్ జీరో ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం నాటు సారాయి నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, శ్రీ సత్య సాయి జిల్లా ఎక్సైజ్ ఈఎస్ గోవింద నాయక్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ పోలీసులు ఎక్సైజ్ అటవీ రెవెన్యూ శాఖ సంయుక్తంగా ప్రజల్లోకి వెళ్లి అవగాహన కల్పించి నాటు సారా నిర్మూలనకు కృషి చేయాలని కోరారు. నాటు సారా తయారు చేస్తున్న గ్రామాల్లో వాటిని తయారు చేయకుండా అదుపు చేస్తే ప్రజల ఆరోగ్య సమస్యలు ప్రాణాలు కోల్పోవడం వంటివి జరగవు అని తెలిపారు. అనంతరం ఎక్సైజ్ సూపరిండెంట్ గోవింద నాయక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో నాటు సహాయ తయారు చేసే వారిని గుర్తించి వారికి తొలుత అవగాహన కల్పించి అనంతరం ఎవరైతే తయారు చేస్తారు వారి పేర్లను గ్రామ సభల్లో వినిపిస్తే



అలాంటి చర్యలకు పాల్పడకుండా ఉంటారని అభిప్రాయం వ్యక్తం చేశారు. బుకపట్నం మండలంలో నర్సింపల్లి తండా అధికంగా నాటు సారా తయారు చేస్తుందని అదేవిధంగా పాముదుర్తి మారాలా, గసిగివారిపల్లి, పుట్టపర్తి మండలంలో పెదపల్లి తండా, నల్లమడ మండలంలో మదిరేపల్లి, రెడ్డి కుంట నేల వంక తాండ తదితర తండాలలో నాటు సారా తయారీని అరికట్టాలని ఇందుకోసం అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసి దాని నిర్మూలనకు చర్యలు చేపడతామని ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నల్లమాడ. తాసిల్దార్లు, డిపిఓ ఆఫీస్ ఏవో, పుట్టపర్తి ఎక్సైజ్ సీఐ నాగరాజు, ఎస్సై రాజు, సిబ్బంది, ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి, నల్లమాడ సిఐ, బుక్కపట్నం ఎస్ఐ, తదితరులు పాల్గొన్నారుఅనంతరం నియోజకవర్గ వ్యాప్తంగా కార్యక్రమానికి రావాలని ఎంపీడీవోలకు తాసిల్దారులకు సెక్రటరీలకు కబురు పంపిన రాకపోవడంపై ఆమె అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

## బత్తలపల్లి గ్రామాన్ని సందర్శించిన వైద్యాధికారులు

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మండలం బత్తలపల్లి గ్రామంలో శనివారం వైద్యాధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.గ్రామంలో 104 ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ,సత్యసాయి జిల్లా వైద్యాధికారి ఫిరోజా బేగం , సత్య సాయి జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి.శ్రీనివాస్ రెడ్డి తనిఖీ చేశారు .ఈ సందర్భంగా ఎన్సిడి సిడి, స్క్రీనింగ్ పరీక్షలు సజావుగా నిర్వహించారని, పరిశీలన కోసం బత్తలపల్లి గ్రామంలో 10 గృహాలు సందర్శించి గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఏవైనా పొరపాట్లు లోటుపాట్లు ఉన్నాయేమో అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో ఎటువంటి పొరపాట్లు ఉండకూడదని సిబ్బందికి తెలియచేశారు .ఈ కార్యక్రమంలో పుట్టపర్తి మండలం వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న ,హెల్త్ సూపర్వైజర్ రమణ, ఎం ఎల్ హెచ్ పి సత్యమ్మ, హెల్త్ అసిస్టెంట్ శివ ఆశ లక్ష్మీనరసమ్మ, లక్ష్మీదేవి 104 సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

రాయదుర్గం, మేజర్ న్యూస్: ఆర్ఎం డాక్టర్ చేసిన వైద్యం వికటించి పట్టణంలోని గ్యాస్ గోడౌన్ ఏరియాకు చెందిన పూజారి విజయ్ (28) మృతి చెందిన విషయం తెలిసిందే. నిరుపేద కుటుంబానికి చెందిన ఆ కుటుంబానికి తనవంతుగా చేయూత నివ్వాలని భావించిన వాల్మీకి బోయ సేవ ఆర్గనైజేషన్ తరుపున టీచర్ నీరుగంటి శ్రీనివాస్ శనివారం అంత్యక్రియల నిమిత్తం రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు టీడీపీ ఇంచార్జి కొండాపురం శ్రీనివాసులు, కావలి రవి, నాగయ్య, తిప్పేస్వామి, పంద్ల వెంకటేశులు, గోవిందు, కలుగోడు వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్ఎంపీపై చర్యలు తీసుకోవాలి

కదుపునొప్పితో వచ్చిన యువకుడికి వచ్చీరాని వైద్యం చేసి ప్రాణాలు తీసిన ఆర్ఎంపీ డాక్టర్ చన్నవీరపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కావలి కొట్రేష్ విలేకర్ల సమావేశంలో డిమాండ్ చేశారు. అలాగే నిండు ప్రాణాన్ని బలితీసుకున్న ఆర్ ఎంపీ వైద్యులు చన్నవీర పై తక్షణమే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం నాయకులతో కలిసి ప్రభుత్వాసుపత్రి ముందు చేసిన ధర్నాలో జిల్లా కమిటీ సభ్యులు బి. మల్లికార్జున డిమాండ్ చేశారు.



# లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పకడ్బందీగా అమలు చేయాలి

## – కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్టిక్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ ( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం మెరుగైన అమలు కోసం) జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని స్కాన్ సెంటర్లను పకడ్బందీగా తనిఖీ చేయాలన్నారు. అలాగే ఒక టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని, గర్భస్థ పిండ లింగం నిర్ధారణ నిషేదిత చట్టము మరియు స్కాన్ సెంటర్లు లేదా డయాగ్నస్టిక్ సెంటర్లు లింగ నిర్ధారణ చేసినట్లయితే ఈ సమాచారాన్ని ఈ టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా ప్రజలు తెలియజేయాలని, అటువంటి వారి ఫోన్ నెంబర్లు, చిరునామా గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఈ విషయాన్ని ప్రజలందరికీ తెలియజేయాలని ఆదేశించారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టం జిల్లాలో పకడ్బందీగా అమలు పరిచే విధంగా యంత్రాంగం పలు చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా ఈ చట్టంపై ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించాలని సూచించారు. ఆడపిల్లల యొక్క ప్రాముఖ్యతను తెలియ పరచాలని, ముఖ్యంగా సోషల్ మీడియాని సంపూర్ణంగా వినియోగించుకోవాలన్నారు. అలాగే ప్రతి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రులలో ఈ చట్టంపై అవగాహన కోసం బోర్డ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ఎట్టి పరిస్థితులలోనూ లింగ నిర్ధారణ పరీక్షలు జరపకూడదని, చట్టం అతిక్రమిస్తే అలాంటి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే లింగ నిర్ధారణ కోసం ప్రయత్నించినా, లేదా ప్రోత్సహించనా అట్టివారిపై కూడా చర్యలు తప్పవన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.ఈబి.దేవి, ఆర్డీటీ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు డా.దుర్గేష్, డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్ డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.సూర్య నారాయణ రెడ్డి, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుమూర్తి శెట్టి, డెమో త్యాగరాజ్, పాల్గొన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహిద్దాం

## – అధికారుల సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్



కదిరి,మేజర్ న్యూస్ : ప్రసిద్ధిగాంచిన శ్రీ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఉద్యోగులు రాజకీయ నాయకులు, ప్రజల అందరి సహకారంతో బ్రహ్మాండంగా నిర్వహిద్దా మని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. శనివారం పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆయా శాఖ అధికారులు దృష్టి సారించాలని చెప్పారు. స్వామివారి ఉత్సవాల్లో భాగంగా నాలుగు రోజుల పాటు బస్సులను పట్టణానికి కొద్ది దూరంలో ఆపివేసి అక్కడ నుంచి భక్తుల కోసం ఆర్టీసీ వారు ఉచిత బస్సులు ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని చెప్పారు. బ్రహ్మరథం వెనుక భాగమన్న తెడ్లు వేసే వారికి ప్రత్యేకమైన గౌరవం ఇచ్చే విధంగా చూడాలని తెలిపారు. తిరువీధుల వెడల్పు పై దృష్టి సాధించామని కచ్చితంగా వాటిని చేసి చూపిస్తామ న్నారు. అందరి సహకారంతో కనిగిరి రీతిలో ఉత్సవాలు నిర్వహించాలని చెప్పారు. తాను ప్రతిపక్షంలో ఎమ్మె ల్యేగా ఉన్నప్పుడు స్వామి వారి కళ్యాణ ఉత్సవానికి దాదాపు 80 లక్షల పైగా పెట్టుబడి పెట్టగా 10 కోట్లు దాకా ఆదాయం వచ్చిందని ఆదాయం పెరిగే విధంగా చర్యలు చేపట్టాలని సూచిం చారు. గతంలో తానే ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు తీసుకొచ్చి ఆచారం తీసుకొచ్చారని ఆచారం ఇప్పుడు కూడా కొనసాగు తుందని, అయితే ఈసారి ముఖ్య రాజకీయ నేతలను తీసుకొచ్చి ప్రపంచవ్యాప్తంగా తెలియ పరిచే విధంగా చేస్తామన్నారు. ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చేతుల మీదుగా బ్రహ్మోత్సవాలకు సంబంధించిన పోస్టర్లను ఆలయ అధికారులు ఆవిష్కరించడం జరిగింది. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి, కదిరి ఆర్డీవో ఎన్ ఎస్ ఎస్ శర్మ, ఆలయ ఈవో వెండిదండి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ కిరణ్ కుమార్, పట్టణ సీఐ డివి నారాయణరెడ్డి ఆలయ అధికారులు, అర్చకులు పాలొన్నారు.

# ఇంటర్ పరీక్షలను పరిశీలించిన కలెక్టర్..



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. పుట్టపర్తి రూరల్ మండల పరిధిలోని మంగళకర జూనియర్ కళాశాలలో జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరీక్ష కేంద్రంలోని వివిధ గదులలో కలియ తిరిగారు. ఈ కేంద్రానికి 484 మంది విద్యార్థులను కేటాయించగా, హాజరు- గైర్హాజర్ వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. 459 మంది విద్యార్థులు హాజరుకాగా, 25 మంది గైర్హాజరైనట్లు ప్రధాన ఆచార్యులు ఆయన దృష్టికి తెచ్చారు. జిల్లాలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో మాట్లాడారు. ప్రథమ సంవత్సర విద్యార్థులకు జరిగిన పరీక్షలో జనరల్ విద్యార్థులలో 11,843 మంది విద్యార్థులకు 11,460 మంది విద్యార్థులు హాజరు అయ్యారు.383 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారు.ఒకేషనల్ విద్యార్థులలో 1580 మంది విద్యార్థులకు గాను 1484 పంది విద్యార్థులు హాజరు అయ్యారు.96 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రఘునాథరెడ్డి తెలియజేశారు. పరీక్షలను జిల్లా స్పెషల్ ఆఫీసర్ చెన్నకేశవ ప్రసాద్, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు సురేష్ బాబు, శ్రీ రామరాజు, శ్రీనివాసరెడ్డి మరియు డిస్ట్రిక్ట్ బల్క్ ఇన్చార్జి వెంకటేశ్వర ప్రసాద్ లు పరివేక్షించారు. మంగళకర జూనియర్ కళాశాలలో ఎం రమేష్, చీఫ్ సూపర్డెంట్, డివో మంజునాథ, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన పీఠాధిపతి



పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : సత్య సాయి జిల్లా పెనుగొండ మండలం శ్రీ కైలాస క్షేత్రానికి అడిగిన వెంటనే బస్సు సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రముఖ ఆయుర్వేదిక వైద్యులు శ్రీ కైలాస క్షేత్ర పీఠాధిపతి తిరుపతి స్వామి తెలిపారు. అప్పట్లో ఎన్టీఆర్ తిరుపతి స్వామి అభ్యర్థన మేరకు శ్రీ కైలాసం క్షేత్రానికి ప్రత్యేక రోడ్డు వేయించడమే తో గ్రామీణ ప్రాంతాల మీదుగా శ్రీ కైలాస క్షేత్రానికి బస్సు వేయడం జరిగినది. ప్రయాణికుల రద్దీ తగ్గడంతో ఆర్టీసీ బస్సులు నిలిపివేశారు. శ్రీ కైలాస క్షేత్రానికి విచ్చేసే భక్తులకు అసౌకర్యంగా మారిందనీ. శ్రీ కైలాస గిరి భువనేశ్వరి సమేత నాగ లింగేశ్వర స్వామి దర్శనానికి పరితపించే భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనీ, ఈ తరుణంలో శ్రీ కైలాస క్షేత్ర పీఠాధిపతి తిరుపతి స్వామి ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శ్రీ కైలాస క్షేత్రానికి బస్సు సౌకర్యం కల్పించి పునర్ వైభవం కల్పించాలని ముఖ్యమంత్రికి తమ అభ్యర్థన తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సత్వరమే ఆర్టీసీ ఎండికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ప్రతిరోజు పెనుగొండ నుండి కియా గొందిపల్లి, శ్రీ కైలాసము మీదుగా ధర్మవరం ప్రత్యేక ఆర్టిసి బస్సు వేసిరు. నూతన బస్సును జెండా ఊపి పీఠాధిపతి శనివారం బస్సును ప్రారంభించారు. దీంతో చుట్టుపక్కల గ్రామస్తులు తో పాటు భక్తులు హర్షం వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు పీఠాధిపతి తిరుపతి స్వామి తోపాటు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగన్న అంజన్ రెడ్డి లక్ష్మి రెడ్డి గొందిపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి



# హోమ్ మంత్రిని కలిసిన జెడ్పీటిసి, కన్వీనర్

అగళి మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలో పర్యటించిన రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితను అగళి మండలం తెలుగుదేశం పార్టీ జడ్పీటిసి ఉమేష్ మరియు తెలుగుదేశం పార్టీ అగళి మండలం కన్వీనర్ కుమారస్వామిలు మడకశిర శాసన సభ్యులు ఎం.ఎస్. రాజు స్వగృహంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా అగళి పోలీస్ స్టేషన్లో సిబ్బంది కొరత , మండలంలో ఉన్న చాలా కాలం గా ఉన్న పెండింగ్ కేసులను పరిష్కరించాలని హోం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన మంత్రి అన్ని సమస్యలను పరిష్కరిస్తామని వారికి హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం మండల కన్వీనర్ కుమార స్వామి, అగళి జడ్పీటిసి ఉమేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో ఎస్సీ ,ఎస్టీలకు రూ. 74 వేల కోట్లు కేటాయించాలి

**-రాష్ట్ర హెూం శాఖ మంత్రి కి ఆల్ ఇండియా ఎస్సీ ఎస్టీ గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం విజ్ఞప్తి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఎస్సీ ,ఎస్టీల సంక్షేమం కోసం రాష్ట్ర బడ్జెట్లో రూ.74 వేల కోట్లు కేటాయించాలని రాష్ట్ర హెూం శాఖ మంత్రి అనితకు ఆలిండియా గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం నగరంలోని ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు స్వగృహంలో రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ '2013 చట్టం లోని చాప్టర్ 2 మూడవ క్లాజు ప్రకారం ప్రస్తుత జనాభా ప్రాతిపదికన ఎస్సీ ఎస్టీ కాంపోనెంట్ ల బడ్జెట్ మొత్తం రూ. 74 వేల కోట్ల రూపాయలు కేటాయింపులు జరిపి ఎస్సీ ఎస్టీల సంపూర్ణ సంక్షేమానికి కృషి చేయాలని కోరారు. అసెంబ్లీ లో ఏపీ రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్లో ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి కేవలం రూ .28 వేల కోట్లు మాత్రమే బడ్జెట్ కేటాయింపులు చేశారన్నారు. ప్రస్తుత బడ్జెట్ సమావేశాలలో రివైజ్ బడ్జెట్ అలోకేషన్స్ సబ్ ప్లాన్ చట్టం'



2013 ప్రకారం జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయింపులు జరిపి రాజ్యాంగం నిర్దేశించిన సంపూర్ణ సామాజిక మరియు ఆర్థిక న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు.
ఈ కార్యక్రమంలో కేంద్ర కమిటీ కార్యవర్గం సభ్యులు సోమశేఖర్ , సభ్యులు రామచంద్ర, జయరాం నాయక్ పాల్గొన్నారు.

# గోరంట్లలో మాదిగ అమరవీరుల సంస్మరణ సభ



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** ఎస్సీ వర్గీకరణ సుదీర్ఘ పోరుబాటలో అసువులు బాసిన అమరవీరుల 13వ సంస్మరణ సభ కార్యక్రమాన్ని శనివారం స్థానిక ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఎం ఈ ఎఫ్, ఎంఆర్పిఎస్ కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాదిగ అమరవీరుల చిత్రపటాలకి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "ఎమ్మార్పీఎస్ జిందాబాద్" మాదిగ అమరవీరులు అమర్ రహే అంటూ నినాదాలు చేశారు. మాదిగలు, ఉప కులాలు మధ్య విద్య, ఉద్యోగ, సామాజికపరంగా జనాభా దామాషా ప్రకారం తమ న్యాయమైన డిమాండ్ల సాధనకై వర్గీకరణ అనివార్యంగా భావించి 1994 లో మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన మాదిగ దండోరా (మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి) గత 3 దశాబ్దాల కాలంలో వర్గీకరణ సాధనే ధ్యేయంగా అలుపెరుగని పోరుబాట సాగిస్తున్న విషయం అందరికీ తెలిసిందేనని వారన్నారు. అయితే ఈ వర్గీకరణ సాధనలో అనేకమంది మాదిగ బిడ్డలు తమ ప్రాణాలను సహితం లెక్కచేయక వర్గీకరణ ఉద్యమానికి జవసత్వాలు అందించారన్నారు. వర్గీకరణ పోరుబాటలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి అనంతపురం జిల్లా తాడిపత్రి పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన తెల్లబండ్ల రవి, తాడిమర్రి పోతలయ్య, తెలంగాణ ప్రాంతం నుంచి ప్రభాకర్, అలిన్ సురేంద్ర, భారతి, మనోహర్ రావు తదితరులు అసువులు బాసిన వారిలో ఉన్నారన్నారు. వీరందరి ఆత్మార్పణ ఫలితమే 2024 ఆగస్టు ఒకటో తారీఖున దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మాదిగలకు అనుకూలంగా తీర్పు ఇచ్చిన విషయం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు. మాదిగల వర్గీకరణ ఉద్యమం కోసం వీర మరణం పొందిన వీరి ప్రాణ త్యాగం ఎప్పటికీ వృధా కాదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సైకిల్ నరసింహప్ప, ఎంఈఎఫ్ విశ్రాంత ఉపాధ్యాయులు ఎస్.వి.రమణ, అంజన్నప్ప, మార్కెట్ యార్డ్ సూపర్వైజర్ ఓబులేసు, వానోవోలు నారాయణ, జక్క సముద్రం కేసప్ప, పుట్టగొండ్లపల్లి రామకృష్ణ, చర్మాల రామాంజనేయులు, కమ్మవారిపల్లె పూజారి నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ ముబారక్

**-శుభాకాంక్షలు తెలిపిన మర్తాడు ఆలీభాషా**



**శింగనమల,మేజర్ న్యూస్** :షాబాన్ నెల ముగిసిన తర్వాత ప్రారంభమయ్యే రంజాన్ మాసం శనివారం నెలవంకను చూసిన తర్వాత ప్రారంభమైందని రంజాన్ మాస శుభాకాంక్షలుమైనార్టీ నాయకుడు కోఆప్షన్ సభ్యులు మర్తాడు ఆలీభాషా తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లింమైనార్టీలు అత్యంత ప్రధానమైన మాసం రంజాన్ మాసం అని ఆయన తెలియజేశారు. రంజాన్ మాసం ఉపవాసాలు ప్రేమ దయా కరుణ వంటి ఎన్నో మంచి కార్యాలకు శుభ సూచకమని తెలియజేశారు. ఇతరుల పట్ల దయ ప్రేమ కరుణ కలిగి ఉండాలని తెలియజేశారు. మొహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గాలతో ముస్లింలు ఈ నెల మొత్తం ఎంతో కఠోరమైన దీక్షతో ఉపవాసాలు ఉండి రంజాన్ మాసాన్ని ఎంతో సంతోషంగా శుఖ,సంతోషాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఉపవాసం ఉండడం పేదల ఆకలి బాధలు తెలిసేందుకు ముస్లింల కోసం ప్రత్యేకంగా ఉపవాస దీక్షలను అల్లాహ్ అందించారని ఆయన ఆదేశాల మేరకు మహమ్మద్ ప్రవక్త సూచించిన సూచనలతో ఎంతో కఠోర దీక్షతో ఉపవాసాలను పాటించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అందరికీ ప్రత్యేకంగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు.

### హెూంమంత్రిని కలిసిన తెలుగు యువత

## రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ

**అనంతపురం సిటీ మేజర్ న్యూస్** నగరానికి విచ్చేసిన హెూం మంత్రి వగలపూడి అనిత ఎం.ఎల్.ఎ ఎమ్మెస్ రాజు నివాసమందు అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హెూంమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు
ఈ సమావేశంలో, ఎమ్మెల్యేలు మరియు హెూం మంత్రి నగరంలోని శాంతిభద్రతల పరిస్థితి, అభివృద్ధి కార్యక్రమాలు మరియు ఇతర ముఖ్యమైన విషయాలపై చర్చించారు. హెూం మంత్రి నగరంలోని శాంతిభద్రతల పరిస్థితిని సమీక్షించారు మరియు నగరంలోని ప్రజల భద్రతను నిర్ధారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.
అంతేకాకుండా, హెూం మంత్రి నగరంలోని అభివృద్ధి కార్యక్రమాల గురించి ఎమ్మెల్యేతో చర్చించారు మరియు నగరంలోని ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి అవసరమైన సహాయం చేయడానికి హామీ ఇచ్చారు. అని సాకే లక్ష్మీనరసింహ తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి తెలియజేశారు



## రాష్ట్ర బడ్జెట్‌లో అభివృద్ధి, సంక్షేమానికి సమ ప్రాధాన్యత

**తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి హర్షం...**



**కూడేరు మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం నందు అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్డీఏ కూటిమి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సారథ్యంలో, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అందజేసిన రాష్ట్ర బడ్జెట్ అన్ని వర్గాలకు సమతుల్యంగా ప్రవేశపెట్టడం హర్షం వ్యక్తం చేయడం జరిగినది, ప్రభుత్వం ప్రజలకుఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోంది అని అన్నారు,రాష్ట్ర చరిత్రలో తొలిసారిగాఅభివృద్ధి,సంక్షేమానికి సమ ప్రాధాన్యతనిస్తూ 3 లక్షల22వేల కోట్లరూపాయలతోబడ్జెట్ప్రవేశపెట్టారన్నారు,ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి సంతకం పింఛన్ల పెంపు పైన చేశారన్నారు. పింఛన్లు అందుకుంటున్నవారిలోసంతోషంస్పష్టంగాకనిపిస్తోందన్నారుబడ్జెట్ కూడా అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యత ఇస్తూ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీలకుఎక్కువ ప్రాధాన్యమించినట్లు శ్రీధర్ చౌదరి హర్షం వ్యక్తం చేస్తూ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు..

## బడ్జెట్‌లో నాయీబ్రాహ్మణులకు పెద్ద పీట

**హర్షం వ్యక్తం చేసిన నియోజకవర్గ నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు నాగరాజు**
**చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన నాయి బ్రాహ్మణులు,**



**కూడేరు మేజర్ న్యూస్ :-** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో నాయీబ్రాహ్మణులకు పెద్దపీట వేసినట్లు నాయీబ్రాహ్మణ ఉరవకొండ నియోజకవర్గం కన్వీనర్ ఎం. నాగరాజు హర్షం వ్యక్తం చేశారు. అనంతరం చంద్రబాబు, పవన్కళ్యాణ్, పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ౹౹౹ రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే అభివృద్ధి జరుగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. నాయి బ్రాహ్మణులకు ఆదరణ పథకం కింద 450 కోట్లు బడ్జెట్లు ప్రకటించడం హర్షించదగ్గ విషయము అన్నారు . అలాగే 200 యూనిట్లు సెలూన్ షాపులకు ఉచిత విద్యుత్తును ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలిపామన్నారు. ఈ శుభ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ లకు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. అని తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉదిరిపికొండ పురుషోత్తం, యూత్ ప్రసిడెంట్ వెంకట్ నంద, రామాంజనేయులు, ప్రసాద్, రాజశేఖర్,సుబ్బరాయులు, సంగమేష్, నాగభూషణం, వెంకటేష్ తదితరలు పాల్గొన్నారు.

## అరకొర నిధులు
## కేటాయింపులతో విద్యా రంగానికి అన్యాయం

**- రాష్ట్ర బడ్జెట్ పై వైయస్సార్ విద్యార్థి విభాగం**
**జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ విమర్శ**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి అరకొర నిధులు కేటాయించి అన్యాయం చేసిందని వైస్సార్ స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అరకొర కేటాయింపులు చేయడం అన్యాయమని కేవలం 9.86% మాత్రమే బడ్జెట్లో కేటాయించడం ఏమిటని కొఠారి కమీషన్ చోపినట్టు ప్రభుత్వ విద్యారంగం అభివృద్ధికి 25% నిధులు కేటాయించాలని విద్యార్థులని , వారి తల్లిదండ్రులను కూటమి ప్రభుత్వం వంచించారని ఇది విద్యావ్యవస్థని దగా చేసే బడ్జెట్ గా ఉందని విమర్శించారు. నాడు-నేడు 2 వ దశలో పూర్తి చేయవలసిన తరగతి గదులు అనేకం ఉన్నాయని వీటి గురించి బడ్జెట్ లో ఎక్కడ ప్రస్తావన లేదని రాబోవు విద్యాసంవత్సరం నుంచి ప్రారంభిస్తామని చెబుతున్న మోడల్ ప్రైమరీ స్కూల్స్కి కావలసిన తరగతి గదులు, వసతుల కోసం బడ్జెట్ లో ఎలాంటి నిధులు కేటాయించలేదన్నారు. విద్యారంగ బాధ్యత నుంచి ప్రభుత్వం వైదొలగుతున్నదనే భావన తేటతెల్లం అవుతుందని తల్లులకి ఇవ్వవలసిన తల్లికి వందనం కేవలం రూ. 9,407 కోట్లతో ప్రతిపాదనలు చేసి కూటమి ప్రభుత్వం తల్లులను మోసం చేసిందని ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి రూ. 15000 చొప్పున ఇస్తామని చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో హామీ ఇచ్చారని ఇప్పుడు బడ్జెట్లో కోత విధించి 84 లక్షల మంది తల్లులను మోసం చేశారని ధ్వజమెత్తారు. గత విద్యా సంవత్సరంలో ఇవ్వవలసిన తల్లికి వందనం పై కనీస ప్రస్తావనలేదని ప్రతినెల రూ. 3000 నిరుద్యోగ భృతి ఇస్తామన్న హామీ పైన మొండి చేయి చూపారని ఇలా విద్యారంగానికి నిధులు అరకొర కేటాయిస్తే గత ప్రభుత్వం అందించిన అత్యున్నతమైన విద్యావ్యవస్థని ప్రస్తుత కూటమి ప్రభుత్వం 20 సంవత్సరాల వెనుకకి నెట్టే ప్రయత్నం చేస్తుందని కూటమి ప్రభుత్వ తీరుపై ఆయన మండిపడ్డారు.




## అంధుల ఆశ్రమ పాఠశాలలో భాష్యం రామకృష్ణ జన్మదిన వేడుకలు

పరిగి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా పరిగి మండలం సేవా మందిరంలో గల అందుల ఆశ్రమ పాఠశాలలో భాష్యం రామకృష్ణ జన్మదిన వేడుకలను హిందూపురం భాష్యం పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం కలిసి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాష్యం పాఠశాలలో విద్యార్థులకు అన్ని విధాల అన్ని రంగాల్లోనూ శిక్షణను ఇస్తుందన్నారు ఆశ్రమ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి పండ్లను తినుబండారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అశోక్ కుమార్, హెచ్ ఎం సల్మా భాను, అనసూయమ్మ, విద్యార్థులు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## అమరవీరులకు ఎమ్మార్పీఎస్ ఘన నివాళి



లేపాక్షి,మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ భవన్ ఆవరణములో ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులకు స్మరించుకుంటూ ఎమ్మార్పీ ఎస్ ఎం ఈ ఎఫ్ అనుబంధ సంఘాల నాయకులు ఘన నివాళి అర్పించారు .ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమం కొరకు ప్రాణాలొడ్డి త్వరలో వర్గీకరణ ఫలాలు పొందుకోబుతున్న సందర్భంగా 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం తర్వాత వర్గీకరణ అమలు కాబోతున్న చరణ రూపుదిద్దుకుంటున్న తరుణంలో, ఈ ఉద్యమానికి ప్రాణాలు అర్పించిన అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని నాయకులు పేర్కొన్నారు..ఇదే స్ఫూర్తితో రాష్ట్ర ప్రభుత్వం త్వరత గతిన ఎస్సీ వర్గీకరణ అమలుచేసి ఎస్సీ కులంలోని 54 ఉపకులాలకు న్యాయం చేయాల్సిందిగా కూటమి ప్రభుత్వానికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి గ్రామ సర్పంచ్ ఆదినారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు పులమతి నారాయణ, ఎమ్మార్పో నరసింహులు, టైలర్ మూర్తి, మద్దిపి అస్వత్త, మారేశ్ నవీన్, చంద్ర , వెంకటేష్ ,నారాయణ తదితర మాదిగ జాతి యువత పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న సస్పెన్షన్‌ను వ్యతిరేకిస్తున్నాం...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర పట్ట బద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేస్తున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామని ఏపీ స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ తెలిపారు. తెలుగు రాష్ట్రాల బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతరం ఆయన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల చెందిన నాయకులతో నిరంతరం అగ్రవర్ణాల కులస్తుల వ్యతిరేకంగా పోరాటం చేస్తుంటే దాన్ని నిర్ణయించుకొని తెలంగాణ ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ లో ఇలాంటి బడుగు బలహీన వర్గాల చెందినటువంటి వారు ఉంటే వాళ్ల ఉనికి కోల్పోతామని మల్లన్న సస్పెండ్ చేశారే గాని ఎమ్మెల్సీ ఎటువంటి తప్పు చేయలేదని అలాగే అవినీతి అక్రమాలకు పాల్పడలేదని అమర్ యాదవ్ తెలిపారు. వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎం రేవంత్ రెడ్డి స్పందించి ఎమ్మెల్సీ మల్లన్న సస్పెండ్ ను ఎత్తివేయాలని ఏపీ స్టూడెంట్స్ జేఏసీ డిమాండ్ చేస్తుంది అన్నారు.

## టిడిపి సీనియర్ కార్యకర్త మృతి

### - నివాళులర్పించిన దేశం నాయకులు



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలం లోని కొండ్ర వారిపల్లికి గ్రామానికి చెందిన తుమ్మెద వేమాచారి (73) అనారోగ్యంతో అనంతపురం లోగల సన్ రైస్ హాస్పిటల్ లో చికిత్సలు నిర్వహిస్తుండగా ఆరోగ్యం క్షీణించి మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెదేపా నాయకులు బుట్టి నాగభూషణం నాయుడు ఆ గ్రామానికి చెందిన తెదేపా నాయకులు వారి ఇంటి వద్దకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మృతుడు వేమాచారి భార్య రాములమ్మ కూడా ఐదు నెలల క్రితం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు వేమాచారికి ముగ్గురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. ఎన్ గంగులప్ప, నాయకులు తదితరులున్నారు.

## జాతీయ బాలిక వారోత్సవాలు

లేపాక్షి, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో శనివారం నాడు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భాగంగా ప్రిన్సిపాల్ నీలిమ అధ్యక్షతన జాతీయ బాలికల దినోత్సవం వారోత్సవాలలో భాగంగా పాఠశాలలోని విద్యార్థినిలకు ఆడపిల్లను రక్షిద్దాం ఆడపిల్లను చదివిద్దాం అని అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అంగన్వాడీ సూపర్వైజర్లు శ్రీ లక్ష్మి, మంజుల హాజరై వారు మాట్లాడుతూ ఆడ పిల్లను బాగా చదివించాలి. వారు బాగా చదువు కొంటే ఆ కుటుంబ కూడా ఆరోగ్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో ప్రిన్సిపాల్ నీలిమ అంగన్వాడీ కార్యకర్తలు ధనమ్మ, భాగ్యమ్మ, సంపూర్ణమ్మ, సుజాతమ్మ, పార్వతి, మాదవి మంజుల, అంగన్వాడీ కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అభివృద్ధి సంక్షేమంపై మంత్రి ప్రత్యేక దృష్టి

### - అధికారులు నిబద్ధతతో విధులు నిర్వహించాలి - ఎంపీపీ ఆదినారాయణ యాదవ్



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజ కవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మన శాసన సభ్యులు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రత్యేక దృష్టి, ఆసక్తి కలిగి ఉన్నారని ప్రజా సమస్యలు, ఇబ్బందులు ఆయన దృష్టికి తెచ్చిన వెంటనే స్పందిస్తున్నారని, ఆయన ఆశయాలు, కూటమి ప్రభుత్వ ఆశయ సాధనకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలని శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన సర్ సభ్య సమావేశంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ తెలిపారు. రానున్న వేసవిలో మండలంలో ఎటువంటి నీటి ఎద్దడి నెల కొనకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారని వారి సూచనల మేరకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలని ఎంపీపీ అధికారులకు తెలిపారు. గతంలో ఉన్న నీటి సమస్య తీరిందని ప్రస్తుతం సక్రమంగా నీరందుతు న్నాయని అధికారులు తెలిపారు. స్థానిక కేజీబీవీ పాఠశాల సమీపానగల కాలనీ పరిధిలోని అక్రమా లపై, స్టేడియం స్థల ఆక్రమాలపైన చర్యలు తీసుకోవాలని వస్తున్న ఫిర్యాదులపై క్షేత్రస్థా యిలో సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించి, నిజమైన లబ్ధిదారులను గుర్తిం చి, వాటిని క్రమబద్ధీ కరించిన పంచాయతీ వారు మౌలిక వసతు లు కల్పిస్తారని ఇళ్లకు డోర్ నెంబర్లు ఏర్పాటు చేయడం వలన పంచాయతీకి ఆదా యం పెరుగుతుందని వీటిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. పేదల కు కేటాయించిన స్థలం లో జరుగుతున్న అవినీతి అక్రమాల పైన, అక్రమంగా నిర్మించిన వాణిజ్య భవననిర్మాణం పైన, గతంలో జరిగిన అవినీతి అవకతవకల పైన ఆర్డీవో దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని వీటిపై తగు చర్యలు తీసుకోవడానికి మూ డు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తగు చర్యలు తీసుకొనడానికి నివేదికలు పంపడం జరుగుతుందని తాసిల్దార్ నారాయణ స్వామి తెలిపారు. స్థానిక గ్రంథాలయ భవనానికి ప్రహరీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరైన పనులు చేపట్టలేదని వాటిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపా రు. మండలంలో కంది సాగు చేసిన రైతుల సౌకర్యార్థం రెండు ప్రభుత్వ కందుల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఏవో లక్ష్మీనరసింహ తెలిపారు. మండ లాన్ని కరువు మండ లంగా ప్రభుత్వం ప్రకటించి కూలీలకు అదనపు పండి దినాలు మంజూరు చేసిన, కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటినుండి నేటి వరకు ఎటువంటి ఉపాధి పనులు చేపట్ట లేదని, గత ఆర్థిక సంవత్సరానికి చెందిన 50 శాతం పనులు మాత్రమే కూలీలకు కల్పించారని, పండ్ల తోటల అభివృద్ధి పథకంలో భాగంగా మండలానికి 384 యూనిట్లు మంజూరైన నేటికి ఒక యూనిట్ గాని మంజూరు కాలేదని, గోకులం షెడ్లు మంజూరైన వాటిని ప్రారంభిం చలేదని, వీటితోపాటు సగం పైగా ఉపాధి పని దినాలు కల్పించకపో వడంతో మండలం లోని రైతులు, కూలీ లు కోట్లాది రూపా యలు నష్టపోయారని పలువురు సర్పం చులు ఆరోపించారు. అనివార్య కారణాలు, సాంకేతిక లోపాల కారణంగా పనులు సక్రమంగా చేపట్ట లేకపోయామని ప్రస్తుతం టెక్నికల్ సిబ్బంది సహకారంతో పనులు చేపట్టడానికి చర్యలు చేపట్టినట్లు ఏపీవో రాఘవరెడ్డి తెలిపారు. మలకవేమల, తిమ్మా నాయుని పాలెం, పొడ రాళ్లపల్లి, బోధనాం పల్లి తదితర గ్రామాలలో నీటి సమస్య ఉన్నట్లు సర్పంచులు సభ దృష్టికి తెచ్చారు. అనంతరం వివిధ శాఖల ప్రగతిపై సమీక్షించారు. ప్రతి అధికారి తప్పనిసరిగా సర్వసభ్య సమావే శానికి హాజరుకా వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండ ల ఉపాధ్యక్షులు వెంకటరెడ్డి, జడ్పిటిసి తిరుమల సేవే నాయక్, కో ఆప్షన్ సభ్యుడు చిన్న బాల ముని, తహసిల్దార్ నారాయణస్వామి, ఈవో ఆడి దివాకర్, వివిధ శాఖల అధికారులు సర్పం చులు ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ చైతన్య స్కూల్ వార్షిక వేడుకలు

### - ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కందికుంట



కదిరి, మేజర్ న్యూస్: పట్టణ సమీపంలోని నాగిరెడ్డిపల్లి వద్ద ఉన్న శ్రీ చైతన్య స్కూల్ వార్షిక దినోత్సవ వేడుకలు శనివారం ఆ పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కదిరి నియోజకవర్గ శాసనసభ్యుడు కందికుంట వెంకట ప్రసాద్, శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి అనంతరం శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ బి.ఎస్ రావు చిత్రపటానికి ఘన నివాళులర్పించారు. అనంతరం శాసన సభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ నేటి తరం విద్యార్థులకు టెక్నాలజీ పరంగా అద్భుతమైన ఆలోచన విధానాలు ఉన్నా యని, మీ ఆలోచన విధానాలకు అనుగుణంగా అద్భుతమైన పాఠ్య ప్రణాళికతో పాటు చక్కటి పచ్చ దనం మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించడానికి శ్రీ చైతన్య స్కూల్ ఎప్పుడు కూడా ముందంజలో ఉంటుందని కొనియాడారు . ఇంతటి అద్భుత మైన అవకాశాన్ని విద్యార్థులైన మీరు అందిపుచ్చుకొని మీ భవిష్యత్తుకు మీరే బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు.శ్రీ చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలలో ఇప్పటి వరకు విస్తరించబడిన 21 బ్రాంచ్ లలో 20వేల మంది విద్యార్థులు, దాదాపు 2000 మంది సిబ్బంది తో శ్రీ చైతన్య స్కూల్స్ విజయవంతంగా నడుపబడుచున్నవని, అన్ని బ్రాంచ్ లోను టెక్నాలజీతో కూడుకుని ఉన్నటువంటి విద్యతోపాటు సాంస్కృతిక, క్రీడా రంగాలలో కూడా తగిన శిక్షణను ఇస్తూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి శ్రీ చైతన్య విద్యాసంస్థలు ఎంతగానో తోడ్పాటు నందిస్తున్నాయని సభాముఖంగా తెలియజేశారు. ప్రత్యేకంగా కదిరి పట్టణ ప్రజల కోరిక మేరకు విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు, విద్యా వేత్తలు , ఎందరో ప్రముఖులు సహకారంతో మన కదిరి పట్టణంలో శ్రీ చైతన్య పాఠశాల స్థాపించి విజయవంతంగా నడుపుతున్నాం . అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ రెడ్డి, సమీనా ఖాన్, విశ్వనాథ్, కోఆర్డినేటర్ తిరుమలేష్ రెడ్డి, డీన్ హరి నారాయణ, జోనల్ ప్రైమరీ ఇన్చార్జ్ అనిత, జోనల్ ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ సబిత, ఏవో లక్ష్మీనారాయణ, ప్రైమరీ ఇన్చార్జ్ అమ్మాజాన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పింఛన్ల పంపిణీ.. రేషన్ పంపిణీని తనిఖీ చేసిన తహశీల్దార్

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల వ్యాప్తంగా వితంతు వులు, వృద్ధులు, వికలాంగులకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పింఛన్ల పంపిణీని శనివారం మండలంలోని గౌకనపల్లి గ్రామంలో తహసిల్దార్ దేవేంద్ర నాయక్ పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో పల్లి గ్రామంలో ఎండి యు వాహనం ద్వారా నిత్యావసరకు సరుకుల పంపిణీని తాసిల్దార్ తనిఖీ చేపట్టారు. ప్రభుత్వ నిబంధనల మేరకు కార్డుదారులకు సరుకులు అందిం చాలని ఆదేశించారు. పంపిణీలో అవకతవకలకు పాల్పడితే సిబ్బందిపై చర్యలు ఉంటాయని తాసిల్దార్ హెచ్చరించారు. వారు వెంటనే సిబ్బంది పాల్గొన్నారు.





## 6న ధర్నాను విజయవంతం చేయాలి

### – ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్

పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ : ఆశ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం చర్చలు జరిపి ఒప్పందం కాఫీని విడుదల చేసి సంవత్సరం దాటిన నేటికీ ప్రభుత్వం జీవోలు విడుదల చేయలేదని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు ఈఎస్ వెంకటేష్, సాంబయ్య, సౌభాగ్య పేర్కొన్నారు. శనివారం పుట్టపర్తి సిపిఎం కార్యాలయంలో ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు సౌభాగ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశం లో ఆరవ తేదీ నిర్వహించు ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏపీ ఆశా వర్కర్లు యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా చేపడుతున్నామని తెలిసి దానిని నీరుగారిచేందుకు ప్రభుత్వం రెండు మూడు సమస్యలను ఒప్పుకున్నట్లు ప్రకటన జారీ చేసిందని వాటిని నమ్మకుండా ఈ నెల 6న రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాను జయప్రదం చేయాలని, పెద్ద ఎత్తున ఈ ధర్నా కార్యక్రమంలో ఆశా వర్కర్లు పాల్గొనాలని, వారు కోరారు. కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను హరించి వేస్తుందని అనేక ఏళ్లుగా పోరాడి సాధించుకున్న చట్టాలను లేబర్ కోడ్స్ గా మార్చి యజమానులకు కార్మికులకు బానిసలుగా చేస్తుందని స్కీన్ వర్కర్ల ను కార్మికులుగా గుర్తించడం లేదని ఎన్నికల ముందు ఒక మాట ఇప్పుడు ఒక మాట మాట్లాడుతున్నారని వైద్య ఆరోగ్య రంగానికి నిధులు కేటాయింపులు నానాటికి తగ్గుతున్నాయని, ప్రజా ఆరోగ్యం పైన భద్రత కరువైందని తెలిపారు .ఆశ వర్కర్ల కనీస వేతనాలు చెల్లించి, కమ్యూనిటీ హెల్త్ వర్కర్ ని ఆశలుగా మార్పు చేయాలని, ఒప్పంద జీవోలను విడుదల చేయాలని ,ఏఎన్ఎం శిక్షణ పొందిన వారికి పెర్మనెంట్ ఉద్యోగాలు ప్రాధాన్యత కల్పించాలని, దశలవారీగా ఆశ వర్కర్లకు ఏఎన్ఎం శిక్షణ ఇవ్వాలని సర్టిఫికెట్లు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల జిల్లా యూనియన్ నాయకులు ఆఫీస్ సిబ్బంది సిద్దు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ అమరవీరులకు ఘన నివాళులు



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ఎస్సీ రిజర్వేషన్ల ఉప వర్గీకరణ కోసం 30 సంవత్సరాల మాదిగ దండోరా ఉద్యమ చరిత్రలో అనేక పోరాటాలు, ఉద్యమాలు చేయడమే కాకుండా జాతి స్వప్రయోజనాలైన ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసి, అసువులు బాసిన ఎమ్మార్పీఎస్ అమర వీరులకు, హిందూపురం ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటి ఆధ్వర్యంలో అంబేద్కర్ కూడలిలో దండోరా ఉద్యమంలో వారు పోసించిన క్రియశీలక పాత్రను, వారి పోరాట పటిమను, ఉద్యమ స్ఫూర్తిని, వారి ప్రాణ త్యాగాలను స్మరించుకొని, నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ తాలూక అధ్యక్షులు సతీష్ కుమార్, జిల్లా అధ్యక్షులు ఆంజినేయులు, పార్లమెంట్ అధ్యక్షులు ఆనంద్, తాలూకా ఉపాధ్యక్షులు శ్రీరాములు, రామ్మూర్తి, టౌన్ ప్రెసిడెంట్ నరసింహలు, రూరల్ ఇంచార్జ్ నాగార్జున, ఎంఈఎఫ్ నాయకులు బండారు శంకర్, టైలర్ గంగాధర్, విక్కి, కొట్నూర్ రాజు, రామ్ చిరంజీవి, ప్రేమ్, నారాయణ పాల్గొన్నారు.

## బడ్జెట్ చూస్తే బాబు షూరిటీ, భవిష్యత్తు లో మోసం గ్యారెంటీ

### – జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు నరసింహామూర్తి



మడకశిర, మేజర్ న్యూస్ :ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్రఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్ లో పేద ప్రజల నడ్డి విరిచే విధంగా ఈ బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మాని పల్లి నరసింహ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గతంలో ఎలక్షన్ ముందర కూటమి ప్రభుత్వం ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీల లో కొన్ని పథకాల ను పక్కన పెట్టిన విధానం చూస్తే బాబు షూరిటి భవిష్యత్తు లో మోసం గ్యారెంటీ అనే విధంగా ఉందన్నారు. ఆర్థికంగా వెనుకబడినటువంటి ఎస్సీ, ఎస్టీ, బీసీలకు సంబంధించి 50 ఏళ్లకే పింఛన్ ఇస్తానన్నటువంటి వాగ్దానాన్ని కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. అదేవిధంగా ఆడబిడ్డ నిధి కింద 18సంవత్సరాలు పైబడినటువంటి వారందరికీ నెలకు1500 రూపాయలు, నిరుద్యోగులకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి, అదేవిధంగా మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం ఇస్తామని చెప్పిన కూటమి నాయకులు వీటి గురించి బడ్జెట్ లో ప్రస్తావనే చేయకుండా పక్కన పెట్టేసి,బడ్జెట్ ను ప్రవేశపెట్టడం ఏపీ ప్రజలను మరొకసారి కూటమి ప్రభుత్వం మోసం చేయడం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. అధికారమే పరమావధిగా ముఖ్యమంత్రి కుర్చీ కోసం లేనిపోని అబద్ధపు హామీలు ఇవ్వడం,అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని తుంగలో తొక్కడం చంద్ర బాబు నైజం . మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యగా ఆయన అభివర్ణించారు. కూటమి ప్రభుత్వం ఎలక్షన్ ముందర ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ హామీలను ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి మూర్తి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రెండు సంవత్సరాలు పూర్తిగా కరోనా వచ్చి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ నవరత్నాల పథకాలు అమలు చేసి, అన్ని వర్గాల ప్రజలకు కొండంత భరోసా కల్పించిన ఘనత వైఎస్ఆర్సిపి ప్రభుత్వాని దేనని ఆయన తెలిపారు. చంద్రబాబు నాయుడు సంపద సృష్టించి పథకాలు ఇస్తామన్నారు కానీ ఎలా సంపాదించాలో చెవిలో చెప్పండి అని హేళన చేసి మాట్లాడడం చూస్తే విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజలను ఆర్థికంగా ఆదుకోవాలని జిల్లా యస్సి సెల్ అధ్యక్షులు జమ్మానిపల్లి నరసింహ మూర్తి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అమర వీరుల మాదిగ కుటుంబాలను ఆదుకోవాలి

### – రెండు తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసిన దండు వీరయ్య మాదిగ

మడకశిర, మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని డి ఎచ్ పి ఎస్ కార్యాలయంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం అర్ హనుమంతు అద్యక్షతన శనివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏ పిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు దండు వీరయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ పోరులో రెండు తెలుగు రాష్ట్రాలలో 14 మంది మాదిగ సోదరులు అమరులైనారని ,అమరులైన సోదరుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వాలు పదిలక్షల చొప్పున ఆర్థిక సహాయం, కుటుం బానికి మూడెకరాల భూమిని కొనుగోలు ఇవ్వాలని అదేవిధంగా అమరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వపు ఉద్యోగం కల్పించి వారిని ఆదుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ను దండి వీరయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా అమరుల ఆశయమైన ఎస్సీ వర్గీకరణ ఏబి సిడిలను రెండు తెలుగు రాష్ట్రాల్లో సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా అమలు పరచాలన్నారు.అదే విధంగా 2025 రాష్ట్ర బడ్జెట్ లో ఎస్సీలకు కేటాయించిన 22500 కోట్ల రూపాయలను ఎస్సీలవారి సంక్షేమానికే వినియోగించాలన్నారు. మలుపు పథకం ద్వారా ఇదివరకే



ఏర్పాటుచేసిన లేదర్ పార్కులను పునః ప్రారంభించి నిరుద్యోగ మాదిగ యువతను ఆదుకోవాలని దండు వీరయ్య ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఈ .కార్యక్రమంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు హనుమంతు, నాయకులు టీ అంజినప్ప, ఎం శ్రీనివాస్, మటం లక్ష్మీనారాయణ,పిడిఎస్యు నాయకుడు ఉమేష్ నాయక్,ఎం ఎస్ రఘునాథ్,టీ అర్ అంజి,హనుమంతు, కాంతరాజు, రోద్దం రామకృష్ణ, మూర్తి,నరసింహ రాజు, సోమప్ప,విద్యార్థులు రవి హనుమంతు,చరణ్,నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ డిమాండ్‌తో భూమి సర్వే

రాయదుర్గం, మేజర్ న్యూస్: బొమ్మనహాళ్ మండలం, చంద్రగిరి గ్రామంలో చలానా కట్టినా భూసర్వే చేయకుండా రెవెన్యూ అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడంతో భూతగాదా పెరిగి గత సంవత్సరం నవంబర్ లో కృష్ణమూర్తి గుప్త అనే వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. అన్యాయానికి గురైన ఆ కుటుంబానికి బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి చిందనూరు నాగరాజు అండగా నిలిచారు. భూ సర్వే చేసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలంటూ బొమ్మనహాళ్ తహసీల్దార్ కార్యాలయం ముందు పలుమార్లు ధర్నాలు చేపట్టారు. దీంతో దిగివచ్చిన అధికారులు పోలీసుల బందోబస్తు మధ్య, చిందనూరు నాగరాజు ఆధ్వర్యంలో శనివారం 10.80 ఎకరాల పొలాన్ని సర్వే చేశారు. ఈ సందర్భంగా చిందనూరు నాగరాజు మాట్లాడుతూ సర్వే అయితే జరిగిందని, ఆ కుటుంబానికి చెందిన పొలం రికార్డులు అన్ని సక్రమంగా ఉన్నాయి. ఆ రికార్డుల ప్రకారం న్యాయం చేస్తే, రెవెన్యూ అధికారులను అభినందిస్తాం. ఒత్తిళ్లకో, లంచాలకో పాల్పడి సర్వేలో అవకతవకలు చేసి, ఆ కుటుంబానికి అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. దశల వారిగా ఉద్యమం చేయడానికైనా సిద్ధపడతామని



ఇంకా అవసరం అయితే ప్రైవేటు కేసులు పెట్టి, కోర్టును ఆశ్రయిస్తామన్నారు. వందశాతం రెవెన్యూ అధికారులు న్యాయం చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. సర్వే కు సహకరించిన తహసీల్దార్, మండల సర్వేయర్లకు, బందోబస్తు నిర్వహించిన పోలీసులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రామాంజినే యులు, నియోజకవర్గ అధ్యక్షులు జయచంద్ర, కన్వీనర్ కృష్ణతో పాటు బాధిత కుటుంబసభ్యులు, రైతులు, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సరస్వతి విద్యా మందిరం వార్షికోత్సవాలు



పామిడి మేజర్ న్యూస్ అఖిల భారతీయ శిక్ష సంస్థాన్ అనుబంధమైన సరస్వతీ విద్యా మందిరం ఉన్నత పాఠశాల యందు 49వ వార్షికోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. అందరి ఆదరాభిమానాలతో శుక్లపక్ష చంద్రుని వలె అభివృద్ధి చెందితూ ప్రతి ఏటా పదవ తరగతి యందు అత్యుత్తమ ఫలితాలను సాధిస్తూ విద్యావేత్తలచేత, మేదావులచేత ప్రశంసలు అందుకుంటున్న పాఠశాలలో శనివారం విద్యార్థుల చేత ఆటలపోటీలు క్రీడలు,ప్రదర్శనల తోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాయామం, భారతీయ సాంప్రదాయాల అంశాలలో ప్రదర్శనలు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విద్యార్తులు వారి తల్లిదండ్రులు అధికారులు అనధికారులు విద్యావంతులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని తిలకించరు. విద్యార్థుల ప్రదర్శనలు చూపరులను ఎంతో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంతటా కన్నుల విందుగా జరిగింది. పాల్గొన్న వారందరూ ప్రశంసలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆసుపత్రి ఇండస్ట్రియల్ అనూరాధ ప్రభాకర్, తేజోష్ణ, మండల ఎంఈఓ జయ నాయక్,రిటైర్డ్ ఎంఈఓ రాఘవయ్య,లాయర్ ఆలూరు రాఘవేంద్ర,బివిరత్నమయ్య, శ్రీనివాసులు,జోజోడే కుమార్ దత్తు, మంజునాథ్ మనోహర,దేవేంద్రయాదవ్ నాగేష్ యాదవ్, ఆర్ఎస్ఎస్ బృంద నాయకులు, పార్టీలకు అతీతంగా అన్నిరాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేణులు పాల్గొన్నారు.




## ఘనంగా మున్సిపల్ ప్రైమరీ స్కూల్ 123వ వార్షికోత్సవం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పురపాలక సంఘం పరిధిలో 31వ వార్డు కరుణాపురం ఈసీ బాలురు మున్సిపల్ (ఈ ఎం) ప్రైమరీ స్కూల్ 123వ సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా మునిసిపల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ హిందూపురం ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మునిసిపల్ చైర్మన్ మాట్లాడుతూ తాను చదివింది కూడా ఇదే ప్రైమరీ స్కూల్ లో అని, ఇప్పుడు అదే పాఠశాల కి అతిథి గా వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని తెలిపినారు. ఇక్కడ చదువుతున్న విద్యార్థులు అందరూ ఇంకా బాగా చదివి ఉన్నత స్థానాలకు వెళ్ళాలని విద్యార్థులను ఆశీర్వదించారు. అనంతరం ముఖ్య అతిథిలు ను పాఠశాల బృందం ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు గంగప్ప, ప్రసన్న, టీడీపీ నాయకులు సుమో సీన, జనసేన నాయకులు చక్రవర్తి, ఎంజీఎం హెడ్ మాస్టర్ సామ్రాజ్యం, ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ రామాంజినేయులు, పాఠశాల హెడ్ మాస్టర్ సురేష్, ఉపాధ్యాయులు , విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

## వైసిపి మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై చర్యలు తీసుకోండి..

### – హోం మినిస్టర్ అనితకి ఫిర్యాదు చేసిన తెలుగు మహిళలు..



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : వైసిపి మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి అయిన గోరంట్ల మాధవ్ ఇటీవల విజయవాడ క్రైం పోలీసులు నోటీసులు అంజేయగా కేసు విషయమై ప్రస్తావించకుండా అసందర్భంగా ఉద్దేశపూర్వకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని ఉద్దేశిస్తూ రాష్ట్రంలో అంతర్యుద్ధం మొదలవుతుందని, ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని కూల తోయడానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వారి నాయకులు కుట్రలు పన్నుతున్నారని నిస్సందేహంగా తేటతెల్లమవుతున్నది. కావున సమాజంలో ప్రజల మధ్య వర్గ విభేదాలు, విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా శాంతి భద్రతలకు భంగం వాటిల్లే లా మీడియా సమక్షంలో బెదిరించిన వైసిపి మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్రంలో శాంతి సౌభ్రాతృత్వాలతో తెలుగు ప్రజలు కలిసి సంతోషంగా జీవనం సాగించేలా పరిస్థితులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వప్న, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, తెలుగు మహిళలు కంఠదేవి , మహేశ్వరి పాల్గొన్నారు.

## బాలికోన్నత పాఠశాలలో వసతులు కల్పించాలి

### – బీసీ విద్యార్థుల ఫెడరేషన్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: స్థానిక బాలికోన్నత పాఠశాలలో సుమారు 450 మంది విద్యార్థినీలు చదువుకుంటున్నారని, సరియైన వసతులు లేక వారు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే పాఠశాలకు మౌలిక వసతులు కల్పించి విద్యార్థినీలకు సౌకర్యాలు కల్పించాలని బీసీ విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ స్వామి ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు. ప్రహరీ గోడ సక్రమంగా లేకపోవడం తో పందులు గోడదూకి పాఠశాలలో ఒక ప్రవేశిస్తున్నాయి. తద్వారా విద్యార్థినీలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. రాత్రివేళ లో ఇతరులు పాఠశాల ఆవరణలో ఒక ప్రవేశిస్తున్నారని వీటి నివారణ కోసం ప్రహరీ గోడ ఎత్తు పెంచాలని, అలాగే విద్యార్థినీల సంఖ్య కు సరిపడా మరుగుదొడ్లు లేకపోవడంతో వారు ఇబ్బందులు పడుతున్నారని అదనంగా మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని వారు వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాఘవేంద్ర, మండల అధ్యక్షులు కోనేటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్వి కళాశాలలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎస్వీ డిగ్రీ కళాశాలలో హిమోగ్లోబిన్ పరీక్షలు సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి తగ్గుదలను అరికట్టవచ్చునని ఎస్వీ డిగ్రీ కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి తెలిపారు. శనివారం కళాశాలలో జీవసాంకేతిక శాస్త్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిరోజు సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా రక్తంలో ప్రోటీన్ స్థాయి పెరిగి శరీరానికి కావలసిన ఆక్సిజన్‌ను సరఫరా చేయగలదని, రక్తంలో హిమోగ్లోబిన్ స్థాయి తగ్గుదల కావడం ద్వారా శరీరం తగినంత ఎర్ర రక్త కణాల ఉత్పత్తి చేయలేకపోతుందని దీంతో కణాలకు హిమోగ్లోబిన్ లోపిస్తుందని దీనిద్వారా నీరసం,రక్తహీనత ,మైకము, బలహీనత, తలసేమియా ,ఇనుము లోపము,వంటి వ్యాధులు ప్రభిలే అవకాశం ఉందని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఐదువందల మందికి పైగా హిమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ రక్తంలో హిమోగ్లోబిన్ తక్కువగా ఉన్నప్పుడు మీ ఆహారంలో ఐరన్ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలలో గుడ్డు,నారింజ, నిమ్మ,పాలకూర,దానిమ్మ వంటివి తీసుకుంటే మీ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.టి.శ్రీనివాసులు,ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఎ.శ్రీనాథ్ ,జీవసాంకేతిక శాస్త్రం అధ్యాపకులు ఎస్.రిజ్వానా బేగం,టి.సుదర్శన్ రెడ్డి అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.



## హోం మంత్రి ఎస్సీ ఎస్టీల సమస్యలు వినరా..?

### – అర్జీ తీసుకోలేని హోంమంత్రి సమస్యలు పరిష్కరిస్తారనే నమ్మకం లేదు.. సాకే హరి

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : ఎస్సీ ఎస్టీల సమస్యలపై అర్జీ తీసుకోలేని హోంమంత్రి సమస్యలు పరిష్కరిస్తారనే నమ్మకం మాకు లేదంటూ ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ప్రశ్నించారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు హోంమంత్రి వంగలపూడి అనితకు ఎస్సీ,ఎస్టీల సమస్యలపై వినతి పత్రం ఇవ్వడానికి జేఏసీ ఆధ్వర్యంలో వస్తే హోంమంత్రి కలవకుండా వెళ్లిపోవడం బాధాకరమని సాకే హరి ఆవేదన వ్యక్తం చేశారు. దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులు,దౌర్జన్యాలు,అత్యాచార సంఘటనలను హోం మంత్రి దృష్టికి తీసుకెళ్లి అరికట్టడానికి చర్యలు తీసుకోవాలని తెలియజేస్తామంటే కలవనీయకుండా పోలీసు అధికారులు వ్యవహరించడం సరికాదన్నారు. దళితులను హోం మంత్రి చేశామని గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హోంమంత్రి దళిత సమస్యలపై వినతి పత్రం తీసుకోకుండా వెళ్లిపోవడంపై సమాధానం చెప్పాలన్నారు. ఎస్సీ ఎస్టీలపై జరుగుతున్న దాడులు,దౌర్జన్యాలపై కేసులు పెట్టడానికి పోతే ఫిర్యాదుదారులపైనే కౌంటర్ కేసులు నమోదు చేయడం ఎక్కడి న్యాయమన్నారు. మారినాయిదాలతో దాడులు చేసి తీవ్రంగా గాయపరిచిన అత్యాయత్నం కేసులు నమోదు చేయకపోగా 41ఏ నోటీస్ ఇచ్చి దర్జాగా ఇంటికి పంపడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికే నమోదైన ఎస్సీ,ఎస్టీ కేసులపై చార్జిషీట్ వేసి త్వరగా న్యాయ విచారణ జరిపి నిందితులను శిక్షలు పడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దళిత,గిరిజనుల అనేక రకాల సమస్యలను హోం మంత్రి దృష్టికి తీసుకెళ్దాం అనుకుంటే అడ్డదారిలోనే పోలీసులు అక్రమంగా అడ్డుకోవడాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ చెరుకూరి గంగులయ్య జేఏసీ నాయకులు వరికూటి కాటమయ్య, రామకృష్ణ,నాగేంద్ర,వెంకటేశు,రామ్మోహన్, బాబు, రామచంద్ర,లక్ష్మన్న,ఎర్రి స్వామి పాల్గొన్నారు.



## మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తా

### – ఎంఈఎఫ్ జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం జరిగిన ఉద్యమాలలో అసువులు బాసిన అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని మాదిగ ఉద్యోగుల సమాఖ్య (ఎం ఈ ఎఫ్ ) జాతీయ అదనపు ప్రధాన కార్యదర్శి బండారు శంకర్, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు బండారు కదరప్ప పేర్కొన్నారు. (మార్చి 1 న ) మాదిగ అమరవీరుల స్మారక దినం సందర్భంగా శనివారం అనంతపురం జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ భవన్ లో మాదిగ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అమరుల ప్రాణత్యాగాలను కొనియాడుతూ అమరులకు జోహార్లు పలుకుతూ నినాదాలు చేశారు. తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో త్వరలోనే ఎస్సీ వర్గీకరణ అమలు కాబోతున్న సందర్భంగా అమరుల త్యాగాలను నెమరు వేసుకుంటున్నామని అన్నారు. తెలుగు రాష్ట్రాలలో కోటి మంది మాదిగ, ఉపకులాల ప్రయోజనాల కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరులకు మాదిగ జాతి రుణపడి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు యల్లప్ప గారి గంగాధర్, జాతీయ కార్యవర్గ సభ్యులు సాకే అమర్ నాథ్, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్రశేఖర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు మన్నెపాకుల రమేష్, నగర అధ్యక్షులు మీసాల నాగ భూషణ, ప్రధాన కార్యదర్శి నారాయణ స్వామి,బుడగ జంగాల సంఘం నాయకుడు అంజి, నాయకులు సోమలదొడ్డి నాగరాజు, ఓబులేసు, నరసింహులు, వెంకటేష్, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీడీవో విస్తృత పర్యటన

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని పలు గ్రామాల్లో ఎంపీడీవో రఘునాథ్ గుప్తా విస్తృత పర్యటన చేపట్టారు. పింఛన్ల పంపిణీ విధానాన్ని పరిశీలించి పింఛన్లు లబ్దిదారులకు అందజేశారు. పి.కొత్తపల్లి, బాలేపల్లి తండా పంచాయతీ లో ఉన్న పరిసరాలను పరిశీలించి పలు సమస్యలు పరిష్కరించాలి. సర్వే విధానాన్ని వేగవంతం చేయాలని, పెన్షన్ లబ్ధి దారుల తో మర్యాద పూర్వకంగా నడుచుకొని పెన్షన్ కానుకను అందజేయాలన్నారు. సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏపీఎం రమణప్ప, ఈఓఆర్డి శకుంతల, కార్యదర్శి ఆనంద్, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



# రంజాన్ ముబారక్

## – శుభాకాంక్షలు తెలిపిన నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : షాబాన్ నెల ముగిసిన తర్వాత ప్రారంభమయ్యే రంజాన్ మాసం శనివారం నెలవంకను చూసిన తర్వాత ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లాలోని అందరికీ రంజాన్ మాస శుభాకాంక్షలు అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం తెలియజేశారు. ముస్లింల అత్యంత ప్రధానమైన మాసం రంజాన్ మాసం అని ఆయన తెలియజేశారు. రంజాన్ మాసం ఉపవాసాలు ప్రేమ దయా కరుణ వంటి ఎన్నో మంచి కార్యాలకు శుభ సూచకమని తెలియజేశారు. ఇతరుల పట్ల దయ ప్రేమ కరుణ కలిగి ఉండాలని తెలియజేశారు. మొహమ్మద్ ప్రవక్త సూచించిన మార్గాలతో ముస్లింలు ఈ నెల మొత్తం ఎంతో కఠోరమైన దీక్షతో ఉపవాసాలు ఉండి రంజాన్ మాసాన్ని ఎంతో సంతోషంగా శుభ సంతోషాలతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఉపవాసం ఉండడం పేదల ఆకలి బాధలు తెలిసేందుకు ముస్లింల కోసం ప్రత్యేకంగా ఉపవాస దీక్షలను అల్లాహ్ అందించారని ఆయన ఆదేశాల మేరకు మహమ్మద్ ప్రవక్త సూచించిన సూచనలతో ఎంతో కఠోర దీక్షతో ఉపవాసాలను పాటించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా అందరికీ ప్రత్యేకంగా రంజాన్ మాస శుభాకాంక్షలు తెలియజేశారు..

## ఉపాధిహామి కూలీల సమస్యలు పరిష్కరించండి.. సూరి



పుట్లూరు,మేజర్ న్యూస్ :పుట్లూరు మండలం చెర్లోపల్లి గ్రామంలో ఉపాధిహామి కూలీల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకున్నట్లువ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సూరి తెలియజేశారు.ఈసందర్భంగా సూరీ మాట్లాడుతూఉపాధిహామి కూలీలకు పనులు కల్పించడంతో పాటు వారికి పనికి తగ్గ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.వేసవి కాలంలో నీడకోసం టెంటు ఎర్పాటు చేయాలని,పనుల వద్ద మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.దివ్యాంగులకు గ్రామ సమీపంలో పనులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్లమంలో సూరి,పెద్దయ్య,భాస్కర్ రెడ్డి,పలువురు ఉపాధి హామి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షిలో నూతన పెన్షన్ అందజేత



లేపాక్షి, మేజర్ న్యూస్: శాసన సభ సభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలు మేరకు లేపాక్షి మండల కేంద్రం లో భర్తను కోల్పో వడంతో వితంతు పింఛను బొమ్మలాట లక్ష్మీ దేవమ్మకు పింఛన్ తెలుగుదేశం నాయకులు అందజే శారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, టిడిపి నాయలు హెూటల్ బసప్ప, శివప్ప, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ నాయకులు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : మండలంలోని బసప్ప గారి పల్లి గ్రామానికి చెందిన మనోహర్ నూతన గృహప్రవేశం లో మాజీ ఎమ్మెల్యే సోదరుడు, వైసిపి నాయకులు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం నూతన గృహంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. వివాహం అయింది కార్యక్రమంలో ఎంపీపీ శామీర్ భాష, ప్రభాకర్ నాయుడు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మధు నాయుడు, చెన్నారెడ్డి , భయ పరెడ్డి, చంద్రమౌళి, మాజీ సర్పంచ్ వెంకటరమణ, సుధా కర్, నజరుల్లా అక్రమ్, రమేష్, రాజశేఖర్, రామాంజులు, చంద్ర, తదితరులు పాల్గొ న్నారు.

# మహిళ సాధికారతతోనే స్వావలంబన : కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి మేజర్ న్యూస్: మహిళ సాధికారత తోనే స్వాలంబన అని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా జిల్లా మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా ర్యాలీ కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళా సాధికారిక, ఆర్థిక, సాంస్కృతిక విజయాలను గుర్తించి వాటిని గౌరవించాలని, మహిళలకు సమానంగా నాయకత్వ అవకాశాలను కల్పించి, లింగ సమానత్వాన్ని సాధించడం, మహిళలపై హింసను నిరోధించాలని తెలియజేశారు.ఈ సందర్భంగా ఐసిడిఎస్ పిడి సుధా వరలక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలన్నీ నేటి నుండి 08 వరకు జరుగుతాయని తెలియజేశారు. కలెక్టర్ ఆఫీస్ నుంచి గణేష్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. గణేష్ సర్కిల్ నందు మానవహారం ఏర్పాటు చేసి మహిళలకు ,బాలికల యొక్క ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఫిరోజా బేగం, సిడిపిఓ గాయత్రి, జిల్లా కోఆర్డినేటర్ సురేష్ కుమార్ పాల్గొన్నారు.

# అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తాం



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మాదిగ అమరవీరుల ఆశయాలను కొనసాగిస్తామని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బీసీ ఆర్ దాస్ పేర్కొన్నారు. మార్చి 1న సెప్టెంబర్ మాదిగ అమరవీరుల దినోత్సవంను పురస్కరించుకొని శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో కాన్పుల వార్డులో మహిళలకు ఎమ్మార్పీఎస్ నాయకులు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దాస్ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 1994లో ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ స్థాపించి ఆయన నిరంతర ఉద్యమాలు నిర్వహిస్తూ, పోరాటాలు చేస్తున్న క్రమాన్ని గమనించి ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అనంతపురం జిల్లాలో తాడిపత్రి నుంచి రవి, పామిడి మండలం గజరాంపల్లి నుంచి ప్రభాకర్, ఇక్కడ నుండి ఇద్దరు చనిపోవడమే కాకుండా 7 మంది పురుగుమందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేశారని, దేవుని దయతో అందరూ కర్నూలుకు పంపించినందున బ్రతికామని తెలిపారు. మందకృష్ణ మాదిగ మార్చి 1 న మాదిగ అమరవీరుల దినోత్సవంగా జరుపుకోవాలని స్టేట్ ఎగ్జిక్యూటివ్ లో తీర్మానించినందున అప్పటినుండి చిత్తశుద్ధితో వారి ఆశయాల కోసం నిరంతరం ఉద్యమ బాటలో పయనిస్తూ పోరాటం చేస్తూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రభుత్వాసుపత్రి లో కాన్పుల వార్డులో 115 మంది వరకు పండ్లను పంపిణీ చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సూరి, దొడ్డప్ప, శివ, సులోచన, శాంతి, పద్మావతి, లింగమయ్య, జయప్ప తదితరులు పాల్గొన్నారు.

## బేటి బచావో.. బేటి పడావో




అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరం లో రాణి నగర్ 4 అంగన్వాడీ కేంద్రం పరిధిలో పేటీ బచావో బేటి పడావో ర్యాలీని నిర్వహిం చారు. అంగన్వాడీ సూపర్వైజర్ విష్ణువర్ధని నేతృత్వంలో ఈ కార్యక్ర మాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. బాలికల విద్య బాలికల వివాహ వయస్సు పై అవగాహన కల్పిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనేక అనర్థాల గురించి వివరిస్తూ ర్యాలీ కొనసాగించారు. అనంతరం బాల్యవివాహాలకు తాము వ్యతిరేకం అని నినదీస్తూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు చిన్నారులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ పట్టా పొందిన సుకన్య



కూడేరు మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజక కూడేరు మండలం స్థానికమండల కేంద్రంలోని వివేకానంద స్కూల్ పూర్వ విద్యార్థి ఊరుపసుల సుకన్య కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో డాక్టర్ పట్టా పొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ సూరిబాబు శనివారం విలేకర్లకు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూకూడేరు గ్రామానికి చెందినఊరు పసుల నరసింహులు వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ అతని కూతురు అయిన కూతురుఊరుపశువుల,సుకన్య,ఒకటో తరగతి నుండి ఏడవ తరగతి వరకు వివేకానంద ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాలలో విద్యను అభ్యసించారు, 2020 సంవత్సరము నుండి 2025 సంవత్సరం దాకా కడప ప్రభుత్వ వైద్య కళాశాలలో డాక్టర్ పట్టా తీసుకోవడం మా పాఠశాలకు మంచిపేరు ప్రఖ్యాతలు వచ్చాయని ఆయన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుకన్య మాట్లాడుతూ డాక్టరేట్ పట్టా పొందడం చాలా ఆనందంగా ఉంది అని వ్యవసాయ కూలీ పనులు చేసుకుని కష్టపడి నన్ను చదివించడం జరిగిందనిఅని అనంతరం పిజి స్పెషలైజేషన్ డెర్మటాలజీ చేయాలని నాకుఆసక్తి ఉంది అని, ప్రభుత్వ వైద్యాధికారిగా కూడేరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల ప్రజలకు సేవ చేయాలని మేజర్ న్యూస్ తన మనసులోని మాటలు వెలబుచ్చారు.

# లేపాక్షి ఆలయంలో ఘనంగా వసంతోత్సవం



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి శ్రీ దుర్గాదేవి పాపనేశ్వర వీరభద్ర స్వాములు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన దేవాలయంలో జరిగిన మహాశివరాత్రి ఉత్సవాలు నిన్నటి రోజున ముగిశాయి. అభిషేకార్చనలతో శివపార్వతుల వసంతోత్సవంను ఘనంగా నిర్వహించారు. నాట్యమంటపం లో శివపార్వతులను ప్రత్యేకంగా అలంక రించి విశేషంగా పూజ లు చేసారు. వేద పండితులు హెూమాలను నిర్వహించి గ్రామానికి,మంచి జరగాలని ప్రజలు బాగుండాలని దేవున్నికోరుకున్నారు. అలాగే ఆలయంలో ధ్వజా అవరోహణ కార్య క్రమం, రాత్రి శయనో త్సవం కార్యక్రమాలతో ముగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కరణం రమానందన్, ఆలయ ఈఓ నరసింహమూర్తి, ఆలయ అర్చకులు గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఏపీ బడ్జెట్లో గుంతకల్లు నియోజకవర్గం అభివృద్ధికి నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలం

### - సిపిఐ నాయకులు




**గుంతకల్లు అర్బన్ , మేజర్ న్యూస్ :** గుత్తి సిపిఐ కార్యాలయం నందు సిపిఐ నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, మండల కార్యదర్శి రాందాస్, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి నజీర్, మండల సహాయ కార్యదర్శి మధు, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరాముడు, మహిళా సమైక్య నాయకురాలు మాబీ, సిపిఐ నాయకులు డానియల్, పొన్నూరప్ప, నూర్జహాన్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి మాట్లాడుతూ ఏపీ బడ్జెట్లో గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలం అయ్యిందని, గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు గుంతకల్ నియోజకవర్గంలో పర్యటన సందర్భంగా నా పుట్టినరోజు సందర్భంగా రాగులుపాడు దగ్గర ఆంధ్రీనీవా తూమును ఏర్పాటు చేసి గుంతకల్లు, పామిడి మండలాలలోని గ్రామాలకు సాగునీరు, తాగునీరు అందించడానికి 42 కోట్లను నిధులు విడుదల చేస్తున్నానని నియోజకవర్గ ప్రజలకు బాబు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం వైయస్సార్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాగులుపాడు తూము కి 43 కోట్లు విడుదల చేస్తున్నానని మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డి పత్రికల సమావేశంలో జీవోను కాఫీని చూపించడం జరిగింది. నేటికీ ఆ పనులు నోచుకోలేదన్నారు. తిరిగి రాష్ట్ర లో తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చింది. కాబట్టి ఈ బడ్జెట్లో నిధులు విడుదల చేసి పనులు ప్రారంభిస్తారని రైతులు ఆశించారు, కానీ నిధులు విడుదల చేయలేదు. పామిడి మండలంలో టెక్స్టైల్స్ పై ఆధారపడి అనేకమంది మహిళలు, టైలర్లు, వ్యాపారస్తులు, ట్రాన్స్పోర్ట్ మంది ఆధారపడి జీవిస్తున్నారు. అసెంబ్లీ ముగించే సమయంలోపు గుంతకల్లు నియోజకవర్గానికి పై తెలిపిన సమస్యలను పరిష్కరించి గుంతకల్లు నియోజకవర్గంలో అడుగుపెడతారని, నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకి నియోజకవర్గ రైతులు, వ్యవసాయ కూలీలకు, కార్మికులకు శుభవార్తతో వస్తారని గుంతకల్ నియోజకవర్గం ప్రజలు ఎదురుచూస్తున్నారని తెలిపారు.

## నిరుద్యోగ యువతను మోసం చేయటం చంద్రబాబుకు కొత్తేమి కాదు

### ఉద్యోగాలు ఇవ్వకపోగా నిరుద్యోగ భృతిపై బడ్జెట్ లో చేతులెత్తేసిన కూటమి ప్రభుత్వం

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ భాసిద్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు రాష్ట్రంలో 20 లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తాం, ఉద్యోగాలు రాకుంటే యువతి, యువకులకు నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసి ఎన్నికలలో గెలిచి 9 నేలలు అవుతున్న 2వ సారి బడ్జెట్లో నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించకపోవటం దారుణమని, 2014 – 2019 సంవత్సరంలో కూడ నిరుద్యోగ భృతి 2000 రూపాయలు ఇస్తామని మోసం చేశారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యూత్ వింగ్ గుంతకల్లు నియోజకవర్గం అధ్యక్షుడు అబ్దుల్ భాసిద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్న జరిగిన అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ కేటాయింపులో ఉద్యోగాలు గురించి ఉసులేదు, నిరుద్యోగ భృతికి నిధులు కేటాయింపు లేదు. నిరుద్యోగులను వంచించడంలో చంద్రబాబు రికార్డులు సృష్టిస్తున్నారు. ఎన్నికల్లో హమిలు ఇవ్వడం అధికారంలోకి వచ్చిన ప్రతి సారి యువతను దగ చేయటమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారు. తాజా బడ్జెట్ లో కూడా నిరుద్యోగ భృతికి నిధులు కేటాయించడంలో కూటమి ప్రభుత్వం విఫలం చెందింది. రాష్ట్ర వ్యాప్తంగా 2 సంవత్సరాల కూటమి పాలనలో నిరుద్యోగ యువతి, యువకులు నిరుద్యోగ భృతి లేని కారణంగా అక్షరాల రూ. 1.15.200 కోట్లు భృతిని కోల్పోతున్నారు. అదేవిధంగా నిరుద్యోగ భృతి లేని కారణంగా ప్రతి నేల రూ. 5.100 కోట్ల నష్టా పోతున్న నిరుద్యోగ యువత కూటమి ప్రభుత్వంలో ఒక్క నోటిఫికేషన్ లేదు నిరుద్యోగ భృతి లేదు. కాని బడ్జెట్ సమావేశాలు ప్రారంభం లో అసెంబ్లీ సాక్షిగా గవర్నర్ తో లేని ఉద్యోగాలు 4 లక్షలు సృష్టించి ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకోవటం కూటమి ప్రభుత్వానికే చెల్లుతుంది. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామి అమలు చేసేంత వరకు,20 లక్షల ఉద్యోగాలు కల్పించేవరకు, నిరుద్యోగ భృతి 3000 రూపాయలు ఇచ్చేంత వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్వర్యంలో నిరుద్యోగ యువతి, యువకుల పక్షాన రాబోవు రోజుల్లో పోరాటాలు చేస్తామని తెలిపారు.

## లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

### యర్రగుంటపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డి, తదితరులు

### వ్యక్తిగత ఇంకుడుగుంతకు భూమి పూజ.. మరియు సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్, గ్రామ సచివాలయం తనిఖీ.. నర్సరీని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండలంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా యర్రగుంటపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడిపత్రి మున్సిపల్ చైర్ పర్సన్ జెసి ప్రభాకర్ రెడ్డితో కలిసి పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లబ్ధిదారుల బాగోగులు అడిగి తెలుసుకుని పెన్షన్ సక్రమంగా అందిస్తున్నారా, పెన్షన్ పంపిణీ సమయంలో డబ్బులు ఏమైనా అడుగుతున్నారా అంటూ లబ్ధిదారులతో ఆరా తీశారు. అనంతరం గ్రామంలో ఎన్ఆర్ఈజిఎస్ కింద లబ్ధిదారురాలు వెంకట లక్ష్మమ్మ ఇంటి వద్ద వ్యక్తిగత ఇంకుడు గుంతకు జిల్లా కలెక్టర్ భూమి పూజ చేశారు. త్వరగా ఇంకుడు గుంతను పూర్తి చేయాలని సూచించారు. తదనంతరం గ్రామంలో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ను తనిఖీ చేసి, వర్మీ కంపోస్ట్ తయారు, తదితర వివరాలను జిల్లా కలెక్టర్ ఆరా తీశారు. సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను ప్రతి గ్రామంలో పనిచేసేలా చూడాలన్నారు. ఆ తర్వాత గ్రామ సచివాలయాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. సచివాలయం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నారు. అనంతరం కంప – ఎన్పీవై కింద గ్రామం వద్దనున్న అటవీ శాఖ నర్సరీని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడ విత్తనాలు ఎలా తయారు చేస్తారు, ఏ రకమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయి అని తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందులో భాగంగా కూలీలతో మాట్లాడుతూ జిల్లా కరువు జిల్లా అని, నర్సరీలో ఎక్కువ మొక్కలు నాటాలని, బాగా పనిచేయాలని, కూలీ డబ్బులు సమయానికి అందిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. అనంతరం స్వచ్ఛ భారత్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ అనంతపురం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని, సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్ ను పరిశీలన చేశామన్నారు. . ఈ ప్రాంతంలో ముఖ్యమైన ఎన్ హెచ్ 544డి ప్రాజెక్టు వస్తోందన్నారు. ఈ జాతీయ రహదారికి సంబంధించి భూసేకరణ పనులు స్వయంగా తాను చూసి జాయింట్ కలెక్టర్ ని క్షేత్రస్థాయిలో పర్యటన చేయాలని చెప్పడం జరిగిందని, అనంతపురం నుండి కడప సరిహద్దు వరకు ఆరు మండలాలలో ఈ రహదారి వస్తోందని, ఈ రహదారి ఏర్పాటుతో గంటసేపు ప్రయాణం 40 నిమిషాలకు తగ్గుతుందన్నారు. జాతీయ రహదారి ఏర్పాటు వల్ల తాడిపత్రి నుంచి బెంగళూరు, మద్రాసుకు హార్టికల్చర్ ఉత్పత్తులు, కరివేపాకు తీసుకువెళ్లేందుకు భద్రత ఉంటుందని మరియు సమయానికి వెళ్లగలిగే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి మెమెంటో అందించి సర్పంచ్ యుగంధర్ సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మల్లికార్జున, డ్వామా పిడి సలీం భాష, హార్టికల్చర్ డిడి నరసింహారావు, తహసీల్దార్ రజాక్ వలి, ఎంపిడిఓ ఫజిల్ భాష, గ్రామ సర్పంచ్ యుగంధర్, ఈవోఆర్డీ వెంకటేష్, అటవీ అధికారి దీన, ఎపిఓ ఆదినారాయణమ్మ, ఆయా శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సమగ్రాభివృద్ధి.. ప్రజా సంక్షేమానికి భరోసా ఇస్తూ కూటమి హామీలు అమలుకి మార్గ నిర్దేశం చేసిన బడ్జెట్

### ఉరవకొండ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గౌతమ్ కుమార్



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర సమగ్రాభివృద్ధి, ప్రజా సంక్షేమానికి సమ ప్రాధాన్యమిస్తూ, కూటమి హామీలు అములుకి మార్గ నిర్దేశనం చేసేలా బడ్జెట్ రూపొందించారని ఉరవకొండ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గౌతమ్ కుమార్ కొనియాడారు. శనివారం కూటమి ప్రభుత్వం నేతృత్వంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ పై గౌతమ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ రాష్ట్ర 2025 – 26 ఆర్థిక బడ్జెట్ సంక్షేమం, సుస్థిర అభివృద్దే లక్ష్యంగా ఉన్నట్టు, అందుకు తగ్గట్టుగానే కేటాయింపులు ఉన్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అస్తవస్తం చేసిందని, భారత ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణతో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు తగ్గించే చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పంచాయతీరాజ్ శాఖకు పెద్ద ఎత్తున నిధులను, అన్నదాత సుఖీభవ, పేదలకు ఆరోగ్య భీమా, పింఛన్ల పెంపుదల, దీపం 2 పథకాలకు నిధుల కేటాయింపు తో పాటు మిగిలిన సూపర్ సిక్స్ పథకాల హామీలను తప్పకుండా నెరవేరుస్తామని బడ్జెట్ కేటాయింపుల ద్వారా నిరూపించుకున్నట్లు స్పష్టమవుతోందన్నారు. తల్లికి వందనం పథకాన్ని ఈ ఏడాది మే నెల నుంచే అమలు చేసేందుకు రూ.9,407 కోట్లను కేటాయించడం శుభసూచకమన్నారు. అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కలిపి రూ.9,400 కోట్లు ప్రతిపాదించడం రైతుని ఆదుకునే ప్రయత్నంలో భాగంగా ఆయన గుర్తు చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కీలక శాఖ పంచాయతీరాజ్ కు బడ్జెట్ లో రూ.18వేల కోట్లు కేటాయించినందుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు జనసేన ఇన్చార్జి గౌతమ్ కుమార్ ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతున్నట్లు చెప్పారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయితీ రాజ్ శాఖ బాధ్యతలు స్వీకరించిన మొదట్లోనే రోడ్ల అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా రోడ్ల అభివృద్ధిలో భాగంగా 4,300 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు రాగా, ఇప్పటికే మూడు వేల కిలోమీటర్ల వరకు యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు పూర్తిచేసినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ను జనసేనాని పవన్ కళ్యాణ్ తరపున స్వాగతిస్తున్నట్లు తెలిపారు.

## పెద్దవడుగూరు ఎస్బి కానిస్టేబుల్ రామరాజు పై హోంమంత్రికి ఫిర్యాదు



**అనంతపురం మేజర్ న్యూస్ :** పెద్దవడుగూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్బి కానిస్టేబుల్ రామరాజు పై రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనితకు పెద్దవడుగూరుకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వివిధ పత్రికలలో ప్రచురితమైన ఎస్ బి కానిస్టేబుల్ అవినీతి అక్రమాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు వ్యవహారాలను చేరవేస్తున్న అంశానికి సంబంధించి సమగ్ర నివేదికను రాష్ట్ర హోం శాఖ మంత్రి కి విన్నవించారు. గత ఐదేళ్ల కాలంలో అధికారాన్ని అడ్డుపెట్టుకొని సృష్టించిన అరాచకాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఆమెకు వివరించారు. అధికారం పోయిన తర్వాత ప్రస్తుతం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న నేపథ్యంలో ఇప్పటికీ తన వ్యవహారాలను మార్చుకోకుండా ఎప్పటికప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలకు అండగా నిలుస్తూ వ్యవహారాలను మొత్తం తప్పుదోవ పట్టిస్తున్నాడని ఆమెకు వివరించారు. ఈ అంశానికి సంబంధించి పోలీసు బాసు కు కూడా తెలియజేసిన ఆయన ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గురించి ఆమెకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె రామ రాజు పై శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.










PURAMU, A.P.



ING COLLEGE ANANTHAPURAMU, A.P.
FIRST STEP TO SERVE THE PEOPLE

## పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం

**- ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ కార్యక్రమంలో తేదాపా నాయకులు.**



మడకశిర, మేజర్ న్యూస్:. స్థానిక మండల పరిధిలోని చెందకచర్ల పంచాయతీ మరువపల్లి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం నాయకులు చేపట్టారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు నాయకులు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాష్ట్రంలోని బలుగు బలహీన వర్గాల పేద ప్రజలను ఆదుకున్నది కూటమి ప్రభుత్వం అన్నారు. వృద్ధులకు, వితంతువులకు 3వేల రూపాయల ఉన్న పింఛన్ ను 4వేల రూపాయలకు పెంచి వారిని ఆదుకున్నది కూటమి ప్రభుత్వం అని వారు తెలిపారు..ఈ కార్యక్రమంలో వీఆర్వో జయరాం, నాయకులు వెంకటాద్రి, రామక్రిష్ణప్ప,శివప్ప, శ్రీరామప్ప, శివప్ప, వెంకటేషులు, గిరి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు పునాది ప్రస్తుత బడ్జెట్

**- సోమల ప్రకాష్**



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్తులో రాష్ట్రం అభివృద్ధి లో ప్రథమ స్థానం వహించి ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తిగా నిలిచేలా ప్రస్తుత బడ్జెట్ను కూటమి ప్రభుత్వం రూపొందించడం జరిగిందని భారతీయ జనతా పార్టీ అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల ప్రకాష్ పేర్కొన్నారు. గత వైకాపాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిందని వాటిని భర్తీ చేస్తూ నూతన జవసత్వాలు కల్పించడానికి, పేద మధ్యతరగతి ప్రజలకు, విద్యార్థులకు, రైతాంగానికి, పారిశ్రామిక, శాసన సాంకే తిక రంగాలు కుటీర పరిశ్రమలకు చేయూ తనిచ్చేలా ప్రణాళికలు రూపొందించి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేయడం హర్షనీయమన్నారు. సుమారు 3,22,359 కోట్ల రూపాయల రాష్ట్ర బడ్జెట్ను రూపొందించడం రాష్ట్ర పురోభివృద్ధికి పునాదిలా పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ల దూర దృష్టికి బడ్జెట్ నిదర్శనంగా నిలుస్తోందన్నారు. డబల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోందన్నారు.

## మాదిగ అమరవీరులకు నివాళులర్పించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



తాడిపత్రి మేజర్ న్యూస్: ఎబిసిడి వర్గీకరణలో పోరాటంలో ప్రాణ త్యాగం చేసిన మాదిగ అమరవీరులకు తాడిపత్రి పట్టణ ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ఆవరణలో ఉన్న ఎన్జీవో నందు పట్టణ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పి రాజారత్నం మాదిగ, ప్రధాన కార్యదర్శి టి శివుడు మాదిగ ఆధ్వర్యంలో శనివారం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తాడిపత్రి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జి ఎంపీ పుల్లయ్య మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి1న తెల్లబండ్ల రవి మాదిగ ఎబిసిడి వర్గీకరణ పోరాటంలో ప్రాణాలు అర్పించిన తీరును ఆయనతోపాటు అమరులైన వారిని స్మరించుకుంటూ వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి నందు పేషంట్లకు సూపరింటెంట్ డాక్టర్ దేవిడ్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబులపతి మాదిగ, రాజు కుళ్లాయప్ప మాదిగ, జంజాల పుల్లయ్య మాదిగ, సూరి మాదిగ, భాస్కర్ మాదిగ మరియు ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ ..మాసూలు చంద్రమోహన్



శింగనమల,మేజర్ న్యూస్ : ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ లో నిధులు కేటాయించడం హర్షనీయమని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ తెలియజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నాయకత్వంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాగా భావించి రూపొందించిన బడ్జెట్ ఇది అన్నారు.రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడానికి ముఖ్యమంత్రి చేస్తున్న కృషికి ఈ బడ్జెట్ నిదర్శనమని తెలిపారు. సూపర్ సిక్స్ పథకాల అమలు హామీలో భాగంగా ఎన్డీఏ ప్రభుత్వం నిధులు కేటాయించింది. బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, రైతులు,మహిళలకు, పేదల సంక్షేమానికి ఈ బడ్జెట్లో పెద్దపీట వేశారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించిన సీఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ,మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే బండారు శ్రావణశ్రీ,ఎంపీ అంబిక లక్ష్మీనారాయణలకు మాసుల చంద్రమోహన్ ధన్యవాదాలు తెలియజేశారు.

# హోంమంత్రి అనితతో ఎమ్మెల్యే దగ్గుపాటి భేటీ

**- నగరంలో శాంతిభద్రతలపై చర్చించిన నేతలు**

**- కూటమి ప్రభుత్వంలో పోలీసు వ్యవస్థ నిష్పక్షపాతంగా పనిచేస్తుందన్న దగ్గుపాటి**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనితతో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భేటీ అయ్యారు. ఎస్ఐల పాసింగ్ అవుట్ పేరేడ్ సందర్భంగా అనంతపురం వచ్చిన హోం మంత్రిని హోటల్ అలెగ్జాండర్ లో కలిశారు. జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో, అనంతపురం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్ లతో కలిసి మంత్రిని కలిశారు. అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో శాంతి భద్రతల గురించి చర్చించారు. నగరంలోని నాలుగు పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ సిబ్బంది, ఇతర అవసరాల గురించి చర్చించారు. నగరంలో ట్రాఫిక్ సమస్య నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని దగ్గుపాటి చెప్పారు. ఇందుకోసం మీ సహకారం కావాలని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. నగరంలో పోలీస్ సిబ్బంది సంఖ్యను పెంచడంతోపాటు వారికి అవసరమైన సౌకర్యాలు కూడా



కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో పోలీసులకు పూర్తి స్వేచ్ఛ ఉంటుందన్నారు. రాజకీయ కక్ష సాధింపుల కోసం పోలీస్ వ్యవస్థ పని చేయదన్నారు. ఇందులో రాజకీయ జోక్యం ఎక్కడ ఉండదని స్పష్టం చేశారు.

## రంజాన్ మాసం ప్రారంభ దృష్ట్యా మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టండి

**- ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ**

గార్లదిన్నె మేజర్ న్యూస్ : ముస్లింలకు అతి పెద్ద పర్వదినమైన రంజాన్ మాస ప్రారంభ సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ శుభాకాంక్షలు తెలియజేశారు. 30 రోజులు ఎంతో క్రమ శిక్షణతో ఉపవాస దీక్షలు ఉండి, ప్రార్థనలు, ఖురాన్ పఠిస్తూ, మానవాళికి శాంతి సందేశాన్ని అందించిన ఆ అల్లాహ్ కు కృతజ్ఞతలు తెలుపుతూ,మార్చి 1వ తేదీ నుంచి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభం అవుతున్నందున నియోజకవర్గంలోని ముస్లిం మైనార్టీలు నివసిస్తున్న గ్రామాలు, ప్రాంతాలు, కాలనీలలో మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా నియోజవర్గంలోని మసీదులు ఉన్న ప్రాంతాలలో వెలగని విద్యుత్ వీధి దీపాలు ఉంటే మరమ్మతులు చేయాలని, వీధి దీపాలు లేని విద్యుత్ స్తంభాలు ఉంటే కొత్త విద్యుత్ వీధి దీపాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మసీదు ల వద్ద ఉన్న మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని తెలిపారు. ముస్లిం జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలలో నీటి సమస్య లేకుండా చేయాలని సూచించారు. అలాగే మసీదులు ఉన్న ప్రాంతాలలో అపరిశుభ్రతకు చోటు లేకుండా చూడాలని తెలిపారు. అలాగే మసీదుకు దగ్గర ఉన్న రోడ్లలో కంప చెట్లు, పిచ్చి మొక్కలు, వ్యర్థాలు ఏమైనా ఉంటే తొలగించాలని చెప్పారు. మసీదు ల వద్ద



రోడ్డు మీద గుంతలు ఉంటే వెంటనే పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతిరోజు ఉపవాసం ఉండుటకు అర్ధరాత్రి నుంచి ముస్లింలు సన్నదమవుతారు, అలాగే రాత్రి 10 గంటల వరకు మసీదులందు నమాజ్ చేయుదురు, ఈ సమయాలలో ఎలాంటి ఆటంకాలు లేకుండా పోలీసు వారు శ్రద్ధ పెట్టాలని, అలాగే జులాయి, పోకిరివాళ్ల పట్ల కఠినంగా ఉండాలని పేర్కొన్నారు. ముఖ్యంగా రోజు మాదిరిగానే ఇంకొంచెం ఎక్కువగా పోలీసులు పెట్రోలింగ్ చేసేటట్లు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అలాగే శింగనమల నియోజకవర్గంలోని ఈద్గా ప్రాంతాలపై అధికారులు దృష్టి పెట్టాలని చెప్పారు. ఈద్గా ప్రాంతాలలో పెరిగిన పిచ్చి మొక్కలు, కంప చెట్లు, వ్యర్థాలు ఉంటే తొలగించాలని ఆదేశించారు. రంజాన్ మాసం అంతా మసీదుల వద్ద పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉండేందుకు ప్రత్యేక శ్రద్ధ ను గ్రామపంచాయతీ కార్యదర్శులు వహించేటట్ల అధికారులు దృష్టి కేంద్రీకరించాలని పేర్కొన్నారు.

# కుల వివక్షతను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలి

**- రాష్ట్ర హోం మంత్రి అనితకు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అక్కులప్ప విజ్ఞప్తి**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ మాదిగలపై కుల వివక్షత కొనసాగుతుం దని, వీటిని అరికట్టాలని జిల్లా పరిటాలకు విచ్చేసిన రాష్ట్ర హోం శాఖ మంత్రి అనితకు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు అక్కులప్ప వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో వివక్షతను ఇప్పటికీ చాలా గ్రామాల్లో చాలా గ్రామాలలో కొనసాగు తుందని, రెండు గ్లాసుల పద్ధతి, గుడిలోకి రానివ్వక పోవడం, నాయి బ్రాహ్మణుల షాపుల్లో కటింగ్, షేవింగ్ చేయకుండా , మాదిగలను



అంటరాని వారిగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రా సిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తు న్నారని, పకడ్బందీగా అమలు చేయాలని హోం మంత్రిని ఆయన కోరారు.